# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | సోమవారం | 03-02-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 351 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## భర్త కిడ్నీ రూ.10 లక్షలకు అమ్మేసి ప్రియుడితో లేచిపోయింది

ప్రియుడి మోజులో పడి ఓ మహిళ ఎంతటి దారుణానికి పాల్పడిందో చూడండి. దారుణం అనడం కంటే కట్టుకున్న భర్త పట్ల నయవంచనకు పాల్పడిందంటేనే సమంజసంగా ఉంటుందేమో! కుమార్తె చదువు కోసం అని చెప్పి భర్త కిడ్నీని రూ.10 లక్షలకు అమ్మేసిన ఆ మహిళ...

## ఊచకోత అంటే ఇదే...

ఇంగ్లండ్ తో చివరి టీ20లో టీమిండియా యంగ్ ఓపెనర్ అభిషేక్ శర్మ వీరవిహారం చేశాడు. కేవలం 37 బంతుల్లో 100 పరుగులు సాధించాడు. తొలి 50 పరుగులు చేయడానికి 17 బంతులు ఆడిన అభిషేక్ శర్మ, మరో 50 పరుగులు చేసేందుకు 20 బంతులు ఆడాడు. ఇంగ్లండ్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్,

## రక్షణ బడ్జెట్ విశిష్టతను అర్థం చేసుకోవాలి

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

- కేంద్ర ప్రభుత్వం ఎప్పుడూ రక్షణ వ్యయాల్లో కోత విధించలేదు
- "మేము వారిపై చాలా శ్రద్ధ చూపించాం
- దాని విశిష్టతను మీరు అర్థం చేసుకోవాలి
- ఇది సుదీర్ఘ కాలం కొనసాగుతుంది
- రక్షణ కొనుగోళ్లలో దాదాపు 60 శాతం భారత్లో తయారైనవే

5



## దేశ చరిత్రలోనే అత్యంత ఫ్రెండ్లీ బడ్జెట్ ఇదే



- రూ.12 లక్షల వరకు ఆదాయం ఉన్నవారికి ఇంత ఉపశమనం
- మోస్ట్ ఫ్రెండ్లీ బడ్జెట్ ఇది
- 'ఆప్-ద' ప్రభుత్వం 11 ఏళ్లు వృథా చేసింది
- ఈసారి దేశ రాజధానిలో డబుల్ ఇంజిన్ సర్కారు
- భాజపాపై కేజ్రీవాల్ పార్టీ తప్పుడు ప్రచారం
- ప్రధాని నరేంద్ర మోదీ

5

న్యూఢిల్లీ,ఫిబ్రవరి02,(నిజం చెపుతాం) దేశ చరిత్రలోనే అత్యంత ఫ్రెండ్లీ బడ్జెట్ ఇదేనని మధ్యతరగతి ప్రజలు చెబుతున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీస్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి రూ.12 లక్షల వరకు ఆదాయం ఉన్నవారికి ఇంత ఉపశమనం ఎప్పుడూ లభించలేదన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో దిల్లీలో నిర్వహించిన ప్రచార సభలో తాజా బడ్జెట్ను ప్రస్తావిస్తూ ప్రధాని మోదీ ఈమేరకు ప్రసంగించారు.



## సామాజిక న్యాయం కోసమే కులగణన సర్వే

### రాహుల్ ఆశయం మేరకు కులగణన సర్వే చేపట్టాం

- 96.9 శాతం కుటుంబాలను సర్వే
- బీసీ జనాభా 55.85 శాతం ఉంది

నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

- 3.54 కోట్ల మందిని సర్వే చేసి ఈ నివేదిక రూపొందించినట్లు ప్రణాళిక సంఘం
- కులగణన సర్వే నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెడతాం
- మంత్రివర్గ ఉపసంఘానికి సర్వే నివేదిక సమర్పించిన ప్రణాళిక సంఘం
- దేశంలో ఎక్కడా ఇటువంటి సర్వే జరగలేదని వెల్లడి

5

హైదరాబాద్,ఫిబ్రవరి02,(నిజం చెపుతాం) తెలంగాణలో కులగణన, సమగ్ర కుటుంబ సర్వే చేపట్టడం తెలిసిందే. ప్రణాళిక సంఘం నేడు సర్వే నివేదికను మంత్రివర్గ ఉపసంఘానికి అందించింది. 3.54 కోట్ల మందిని సర్వే చేసి ఈ నివేదిక రూపొందించినట్టు ప్రణాళిక సంఘం అధికారులు తెలిపారు. 96.9 శాతం కుటుంబాలను సర్వే చేసినట్టు వివరించారు. 3.1 శాతం మంది సర్వేలో పాల్గొనలేదని వెల్లడించారు. బీసీ జనాభా 55.85 శాతం ఉన్నట్టు నివేదికలో పేర్కొన్నారు.

## కేంద్రంపై యుద్ధం ప్రకటించి రాష్ట్రానికి నిధులు సాధించాలి

- కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం
- ట్యాంక్బండ్పై అంబేడ్కర్ విగ్రహం వద్ద చేపట్టిన నిరసన
- సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా మోదీ సర్కార్
- కేంద్ర ప్రభుత్వం రాష్ట్రం పట్ల వివక్ష చూపింది
- పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్



5

## కర్ణాటక 'చివరి మావోయిస్టు' లక్ష్మీ లొంగుబాటు

- కర్ణాటక మావోయిస్టు రహిత రాష్ట్రంగా మారింది
- లక్ష్మీ పోలీసుల ఎదుట లొంగిపోయారు
- ఉన్నతాధికారుల ముందు సరెండర్రైన ఆమె ఆర్థిక సాయం
- మావోయిస్టు రహిత రాష్ట్రంగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు

5



## సి కత్తిగూడెం ర్యాంప్లో అక్రమాలు జరిగాయా?

- విజిలెన్స్ అధికారులు ఏమి తేల్చుతారు?
- సెక్రెట్ సర్వే లో ఏం తేలింది
- అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికి రైజింగ్ కాంట్రాక్టర్ ఎందుకు విశ్వ ప్రయత్నాలు చేశారు ?
- శనివారం ఆదివారం జరిగిన విజిలెన్స్ తనిఖీలు అనే చెప్పాలి..



4

## సమాజానికి అవసరమైన చిత్రం ది అవార్డ్ 1996...

- చేనేత కళాకారులపై చిత్రం అభినందనీయం
- దర్శక నిర్మాతలు, నటీనటులకు అభినందనలు
- ది అవార్డ్ ట్రైలర్ ను విడుదల చేసిన సురేష్ ప్రొడక్షన్స్ అధినేత దగ్గుబాటి సురేష్ బాబు

5



## ఈనెల 15లోపే పంచాయతీ ఎన్నికల షెడ్యూల్

- ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశముంది
- జాగ్రత్త అంటూ కార్యకర్తలకు సూచన
- బీసీ రిజర్వేషన్ల పెంపుపై తీర్మానం

\- మంత్రి పొంగులేటి




ఖమ్మంఫిబ్రవరి02,(నిజం చెపుతాం): ఫిబ్రవరి 15లోపే పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశముందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి - తెలిపారు. ఆదివారం ఖమ్మం జిల్లాలో పర్యటించిన ఆయన ఎన్నికలు వస్తున్నాయ్.జాగ్రత్త అంటూ కార్యకర్తలకు సూచించారు. పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్లో ఇటీవల సీఎం రేవంత్రెడ్డి సమగ్ర కుటుంబ సర్వేపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ ఎన్నికల అంశం కూడా చర్చకు వచ్చింది. ఎన్నికలకు సన్నద్ధంగా ఉన్నామంటూ పంచాయతీరాజ్, ఎన్నికల సంఘం అధికారులు తెలిపినట్లు సమాచారం. కులగణన నివేదిక కేబినెట్ సబ్కమిటీకి ఆదివారం అందింది.

## కుంభమేళాకు 20 రోజుల్లోనే 33కోట్ల మంది..

### వసంత పంచమి వేళ మరింత రద్దీ


- అవాంఛనీయ ఘటనలు జరగకుండా పకడ్బంది ఏర్పాట్లు
- ఎటువంటి తప్పిదం లేకుండా చర్యలు
- 33కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరించారు
- ఆదివారం మధ్యాహ్నం 12గంటల వరకే 90లక్షల మంది భక్తులు స్నానాలు



ఫిబ్రవరి02,(నిజం చెపుతాం) మహాకుంభమేళా నేపథ్యంలో వసంత పంచమి నాడు త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు భక్తులు పోటెత్తుతున్నారు. మౌని అమావాస్య రోజున చోటుచేసుకున్న తొక్కిసలాటతో అప్రమత్తమైన యూపీ సర్కార్ ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేస్తోంది. ఎటువంటి తప్పిదం లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించి ప్రభుత్వం సీనియర్ ఐఏఎస్లను రంగంలోకి దింపింది.జనవరి 13న కుంభమేళా ప్రారంభం కాగా ఫిబ్రవరి 1వ తేదీ వరకు ప్రయాగ్రాజ్ లో సుమారు 33కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరించినట్లు యూపీ ప్రభుత్వం అంచనా వేసింది. శనివారం 2 15కోట్ల మంది రాగా ఆదివారం మధ్యాహ్నం 12గంటల వరకే 90లక్షల మంది భక్తులు స్నానాలు ఆచరించినట్లు తెలిపింది వసంత పంచమి పురస్కరించుకొని సోమవారం 4 నుంచి 6కోట్ల మంది రానున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. మరోవైపు కుంభమేళాకు ప్రముఖుల తాకిడి కూడా పెరుగుతోంది. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు ఇప్పటికే ప్రయాగ్రాజ్కు వచ్చివెళ్లగా ఫిబ్రవరి 5న ప్రధాని మోదీ రాక కోసంఏర్పాట్లు చేస్తున్నారు.

## ఢిల్లీలో బీజేపీ అభ్యర్థుల తరపున చంద్రబాబు ఎన్నికల ప్రచారం

ఢిల్లీ,ఫిబ్రవరి02,(నిజం చెపుతాం) ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఢిల్లీ చేరుకున్నారు. చంద్రబాబు ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. ఆయన బీజేపీ అభ్యర్థుల తరఫున ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఎయిర్ పోర్టులో ఆయనకు ఘనస్వాగతం లభించింది. ఢిల్లీలోని తన అధికారిక నివాసం 1 జన్ పథ్ కు వెళ్లిన చంద్రబాబు... అక్కడ్నించి ఎన్నికల ప్రచారానికి తరలి వెళ్లారు. ల్లీలో తెలుగువారు ఎక్కువగా నివసించే ప్రాంతాల్లో చంద్రబాబు ఎన్నికల ప్రచారం సాగుతోంది. బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని చంద్రబాబు తెలుగువారికి పిలుపు ఇచ్చారు.



- ఫిబ్రవరి 5న ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలు
- హెూరాహెూరీగా ప్రచారం
- తెలుగు వారు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో చంద్రబాబు ప్రచారం

# అరకు ఉత్సవాల్లో పాట పాడిన ఐఏఎస్ అధికారి



నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో(అల్లూరి సీతారామరాజు జిల్లా):అరకు ఉత్సవాల్లో ఐటీడీఏ పీవో, ఐఏఎస్ అధికారి అభిషేక్ పాట పాడి అందరిని అలరించారు. నిత్యం విధుల్లో తలమునకలై ఉండే ఆయన 'నీలి నీలి ఆకాశం' అంటూ పాట పాడి తనలో మరో టాలెంట్ ఉందని నిరూపించారు. ప్రొఫెషనల్ సింగర్స్కు ఏ మాత్రం తీసిపోకుండా పాట పాడగా, ఆ పక్కనే ఉన్న మ్యూజిక్ డైరెక్టర్ ఎం.ఎం.శ్రీలేఖ సైతం అభిషేక్ టాలెంట్ చూసి ఆశ్చర్యపోయారు. ప్రస్తుతం ఈ వీడియో సామాజిక మాద్యమాల్లో వైరల్ అవుతోంది.

# రోడ్లలలో దట్టమైన పొగ మంచు



అనపర్తి, నిజం చెప్తా న్యూస్, ఫిబ్రవరి 2: తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలంలో ఆదివారం ఉదయం పొగ మంచు కమ్మేసింది. అనపర్తి –పెదపర్తి, మండపేట – రామచంద్రపురం రోడ్లలలో దట్టంగా పొగ మంచు కమ్మేయడంతో వాహన చోదకులు కాస్త ఇబ్బందులు పడ్డారు. ఉదయం 11 గంటలైన దట్టంగా పొగ మంచు కమ్మేసి ఉంది. రోడ్లపై ఎదురుగా వచ్చే వాహనాలు సరిగా కనిపించక పోవడంతో లైట్లు వేసుకునే వాహనాలు నడిపారు.

# పేదలకు భోజనవితరణ...



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు ) ఫిబ్రవరి 2 :- ...తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఏర్పర్చిన నారా లోకేష్ యువజన ఫౌండేషన్ అన్న ఎన్టీఆర్ జనార్ధన్ క్యారేజ్ ద్వారా980వ రోజు పేదలకు భోజనవితరణ జరిగింది. మలికిపురం వాస్తవ్యులు శాంతి కుమారి పేదలకు అందించారు.రాష్ట్ర కమిటీ తరపున మండపాక సుబ్బు అభినందనలు తెలుపుతూ ఈ మహోన్నతమైన కార్యక్రమంలో అండగా ఉంటున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఫౌండేషన్ అధ్యక్షులు బత్తుల సూర్యప్రసాద్ ఎన్టీఆర్ సీనియర్ అభిమాని మండపాక వెంకటేశ్వరరావు సలీం భాయ్ సత్తిబాబు పోలిశెట్టి శ్రీను ఫౌండేషన్ సభ్యులు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# జర్నలిస్టు హక్కుల సాధనకై ఏపీడబ్ల్యూజేఎఫ్ సమరశీల పోరాటాలకు సిద్ధం



నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో(చిత్తూరు జిల్లా): రాష్ట్రంలో జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) పోరాటాలకు సిద్ధంగా ఉందని రాష్ట్ర నాయకుడు కవరకుంట్ల జయరాజు తెలిపారు. ఆదివారం చిత్తూరు నగరంలోని రెవెన్యూ భవన్ లో చిత్తూరు జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులు అందరికీ అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. జర్నలిస్టుల భద్రత కోసం మీడియా కమిషన్ ను ఏర్పాటు చేసి ప్రత్యేక చట్టాన్ని రూపొందించాలని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాల్లో మాదిరిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేసే జర్నలిస్టులను వర్కింగ్ జర్నలిస్ట్ లుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. జిల్లా రాష్ట్ర స్థాయిలో దాడులు నియంత్రణ కమిటీలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టుల ఐక్యత వారి హక్కుల పరిరక్షణ కోసం చిత్తూరు లో ఫిబ్రవరి చివరి వారంలో జరిగే జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశానికి ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు ప్రకాష్, ఆంధ్రప్రదేశ్ బ్రాడ్కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చల్లా జయచంద్ర అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమాన్ని చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సలీం, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ కోశాధికారి అక్రమ్ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా చిత్తూరు జిల్లా గౌరవాధ్యక్షుడు సాటి గంగాధర్ వర్కింగ్ ప్రెసిడెంట్ గిరి శేఖర్, కోశాధికారి కృపానంద రెడ్డి, చిత్తూరు జిల్లా నియోజకవర్గ అధ్యక్షుడు ఆలకుంట కేశవులు ప్రధాన కార్యదర్శి బాలసుబ్రమణ్యం హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల జర్నలిస్టుల ప్రతినిధులు, ప్రెస్ క్లబ్ ప్రతినిధులు, నియోజకవర్గ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# వైభవంగా ఓం శక్తి సత్సంగం 29 వార్షికోత్సవం





అనపర్తి, నిజం చెప్తాం న్యూస్, ఫిబ్రవరి 2: తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం పొలమూరు గ్రామంలో దేవి సెంటర్లో ఓం శక్తి సత్సంగం ప్రారంభించి ఈ సంక్రాంతికి 29 సంవత్సరములు పూర్తయిన శుభ సందర్భముగా ఓం శక్తి సత్సంగం అధినేతలు మల్లిడి వీర రాఘవరెడ్డి, గొలుగూరి విజయలక్ష్మి గురుమాత ఆధ్వర్యంలో శనివారం రాత్రి సత్సంగం వార్షికోత్సవం ఘనంగా నిర్వచించారు.ఈ వార్షికోత్సవ మహోత్సవంలో అమ్మవారి పూజా కార్యక్రమం మల్లిడి సుబ్రహ్మణ్యేశ్వర రెడ్డి విమల దంపతులు,వారి కుమారుడు మల్లిడి అనిల్ గోవిందరెడ్డి విజయ దంపతులు. జై సాయి రుత్విక్ రెడ్డి(రాయవరం) అల్లుడు సత్తి వెంకటరెడ్డి బాంధవి దంపతులు. చి.సమన్వి (అమెరికా) నల్లమిల్లి ఆదినారాయణరెడ్డి గౌరీ లక్ష్మి దంపతులు. వారి కుమారుడు సందీప్ రెడ్డి దీపికా రెడ్డి దంపతులు. కుషితా రెడ్డి. ద్వితీయ కుమారుడు వెంకటరెడ్డి ( కాకినాడ). వారు అమ్మవారి పూజ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన షుగర్ వ్యాధి నిపుణులు డాక్టర్ తాడి రామగుర్రెడ్డి సతీమణి లలిత రాణి దంపతులను, తాడి సుబ్బారెడ్డి సతీమణి చెల్లయమ్మ దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి కొప్పవరం సూర్య శ్రీ రైస్ మిల్లు అధినేత పోతం శెట్టి ఈశ్వర్ రెడ్డి, పద్మశ్రీ రైస్ మిల్లు అధినేత పోతం శెట్టి గంగిరెడ్డి, ఎంజిఆర్ రైస్ మిల్లు అధినేత కర్రి చక్రవర్తి, మాజీ సర్పంచ్ మేడపాటి గంగిరెడ్డి, శ్రీ విశ్వశాంతి సనాతన సత్సంగం అధినేత టెలిఫోన్ గురు స్వామి సత్యనారాయణ, అనపర్తి ఆంజనేయరెడ్డి, మహేంద్రవాడ గురుస్వామి తాడి వెంకట రామకృష్ణారెడ్డి, అనపర్తి శ్రీ విజయ దుర్గా పీఠం కర్రి శేషారత్నం, అనపర్తి ఓం శక్తి సత్సంగం ,కొప్పవరం, మహేంద్రవాడ, రాయవరం పలు గ్రామాల సత్సంగం అధినేతలు, సత్సంగం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అనపర్తి నల్లమిల్లి ఆదిరెడ్డి కి గౌరవ డాక్టరేట్ అవార్డు







అనపర్తి, నిజం చెప్తాం న్యూస్, ఫిబ్రవరి 2:తూర్పుగోదావరి జిల్లా అనపర్తి గ్రామానికి చెందిన ఇండియన్ ఫార్మసిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, రైజింగ్ హ్యాండ్స్ ఫర్ హెూప్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు నల్లమిల్లి ఆదిరెడ్డి కి గౌరవ డాక్టరేట్ అవార్డు ను డాక్టర్ గూడూరి చెన్న రెడ్డి, డాక్టర్ ఆకుల రమేష్ చేతులు మీదగా సిటీ కల్చరల్ సెంటర్ హైదరాబాద్ లో 01 తారీఖున ఫిబ్రవరి శనివారం అందచేయడం జరిగింది. హెల్త్ కేర్ సర్వీసెస్ ఇన్ ఫార్మసీ, సోషల్ సర్వీస్ మరియు యూత్ డెవలప్మెంట్ విభాగం లో ఆసియా వేదిక్ అంతర్జాతీయ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ స్ఫూర్తి అకాడమీ స్ఫూర్తి ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ పీస్ ఆఫ్ ఇండియా ఎన్జీవో స్ఫూర్తి సర్వీసెస్ సొసైటీ ఇండియా ఎన్జీవో ఆసియా వేదిక్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఈ అవార్డు ప్రదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ నల్లమిల్లి ఆది రెడ్డి మాట్లాడుతు నాకు అందించిన ఈ అవార్డు కు ఆసియ ఇంటర్నేషనల్ కల్చరల్ యూనివర్సిటీ వారికీ ప్రత్యేక ధన్యవాదములు తెలుపుకుంటూ గత దశబ్ద కాలంగా 2013 వ సంవత్సరం లో రైజింగ్ హ్యాండ్స ఫర్ హెూప్ స్వచ్ఛంద సేవా సంస్థ స్థాపించిన మెడికల్ క్యాంపులు, చలివేంద్రం లు, అన్నదానం వస్త్రాధానం కార్యక్రమం లు, కరోనా లాంటి విపత్కర సమయంలో సుమారు 15,000 మందికి భోజనాలు నిత్యావసర సరుకులు, మందులు పంపిణి చేయడం , గవర్నమెంట్ స్కూల్ కి మౌలిక సదుపాయాలు బాత్రూమ్ డోర్ లు నిర్మించుట, అనపర్తి గవర్నమెంట్ హాస్పిటల్ లో భోజనశాల ఏర్పాటు చేయడం, గర్భిణీ స్త్రీలకు, దివ్యాంగులకు, కుష్టి వ్యాధి గ్రస్తులకు, క్షయ వ్యాధిగ్రస్తులకు, రోగులకు పౌష్టికాహారం భోజనాలు పంపిణి చేయడం జిల్లా లో ఉన్న వృద్దాశ్రమం అనాధాశ్రమాలకు భోజనాలు నిత్య అవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది అని ఆర్ధికంగా ఇబ్బంది పడుతున్న విద్యార్థిని విద్యార్థులకు కాలేజీ ఫీజు నిమ్మతం ఆర్థిక సహాయం ఇలా ఎన్నో సేవా కార్యక్రములు చేయడం జరగింది అని దీనికి సహకరించిన దాతలు అందరకి పేరు పేరున ధన్యవాదములు తెలుపుతూ మరియు ఇండియన్ ఫార్మసిస్ట్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడుగా గత 5 సంవత్సరలుగా ఫార్మసీ రంగం అభిరుద్ది కొరకు సమస్యలు పరిస్కారం కొరకు అహర్నిశల కృషి చేస్తూ ఎన్నో సమస్య పరిష్కరిస్తూ మరియు గతంలో ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ కాంట్రాక్ట అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా చైర్మన్ గా, పీసీ.పిన్.డీటీ అడ్వైజరీ కమిటీ మెంబెర్ గా, రైల్వే పాసెంజర్ అసోసియేషన్ అనపర్తి సెక్రటరీ గా, సాధ్య ఫౌండేషన్ జాయింట్ సెక్రటరీ గా, కోస్తాంధ్ర రెడ్డి సంక్షేమ సంఘ%శీ% లో యువజన విభాగం లో హెల్త్ కన్వీనర్ గా, కీలక పాత్ర పోసిస్తూ సమాజానికి నా వంతు సహాయం చేయడానికి నాతో తొడగా నిలుస్తున్న స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులకు, దాతలకు,అసోసియేషన్ నాయుకులకు ప్రత్యేక ధన్యవాదములు తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామ కృష్ణ రెడ్డి, పూర్వపు శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్య నారాయణ రెడ్డి, నల్లమిల్లి శేష రెడ్డి, గోదావరి డెల్టా వైస్ చైర్మన్ తమలంపూడి సుధాకర్ రెడ్డి, అనపర్తి టీడీపీ మండల అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాస రెడ్డి (దత్తుడు శ్రీను), మాజీ జడ్పీటీసీ కర్రి ధర్మ రెడ్డి (దొరబాబు) తదితరులు అభినదించారు.

# ముద్రగడ ఇంటిపై దాడికి జనసేనకు సంబంధం లేదు....



కాకినాడ జిల్లా పెద్దాపురం నిజం బ్యూరో ( రామరాజు ) ఫిబ్రవరి 2:పెద్దాపురం : వైసీపీ నేత, మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం ఇంటిపై దాడి చేసిన వ్యక్తి జనసేన పార్టీ కార్యకర్త కాదని,జనసేన పార్టీకి సంబంధం లేదని కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు తుమ్మల రామస్వామి బాబు అన్నారు. దాడిని తీవ్రంగా ఖండించారు.ఆదివారం పెద్దాపురం జనసేన పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. జనసేన పార్టీ నాయకులు యొక్క మనస్తత్వం ఎటువంటిది అనేది అందరికి తెలిసిందేనని జనసేన పార్టీలో పనిచేస్తున్న ఎవరు కూడా గూండాయిజం చెయ్యరన్నారు. జనసేన పార్టీ క్రమశిక్షణ కలిగిన పార్టీ అని, రాష్ట్రంలో రౌడీ రాజకీయాలు ఉండకూడదని పెత్తందారుల యొక్క పెత్తనం పోవాలనే ఉద్దేశ్యంతో పనిచేస్తోందని అన్నారు. సామాన్యుడు కూడా తలెత్తుకు తిరగాలి, పేదవాడి కడుపునిండా అన్నం తినాలని అనే ఉద్దేశ్యంతో పెట్టినటువంటి పార్టీ జనసేన పార్టీ అన్నారు. ఆ ఇంటి మీద దాడి చెయ్యడం అనేది చాలా బాధాకరమని,దాడి ముమ్మాటికి తప్పు అన్నారు.పద్మనాభం ఇంటి మీదకి వెళ్ళినటువంటి వ్యక్తి జనసేన వ్యక్తి కాదన్నారు.మొట్టమొదటి నుండి జనసేన పార్టీలో పనిచేస్తున్న తనకు ప్రతిఒక్కరూ తెలుసని జనసేన పార్టీలో క్రియాశీలకంగా పని చేసే ప్రతి వ్యక్తితో తనకు పరిచయం ఉందని చెప్పారు.దాడి చేసిన వ్యక్తిని పార్టీలో ఎప్పుడు చూడలేదన్నారు.నిందితుడిని కఠినంగా శిక్షించాలని కోరారు

# స్ఫూర్తిదాయకంగా మోడరన్‌లో మెరిట్ విద్యార్థులకు పురస్కారాలు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)ఫిబ్రవరి 2.చల్లా శ్రీనివాస్ జిల్లా ఇంచార్జ్.నిజం చెపుతాం న్యూస్..ఇటీవల మోడరన్ జూనియర్ కాలేజ్ ఆధ్వర్యంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా స్కాలర్షిప్ కం అడాప్షన్ టెస్ట్ నిర్వహించారు. ఈ పరీక్షలో ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులకు మోడరన్ విద్యాసంస్థల ప్రాంగణంలో అవార్డుల ప్రధానోత్సవం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి పట్టణ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విజేతలకు చైర్ పర్సన్ చేతుల మీదుగా బహుమతి ప్రధానం జరిగింది. ఈ సందర్భంగా చైర్ పర్సన్ శ్రీదేవి మాట్లాడుతూ.... ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహించడానికి మోడరన్ అధినేత లయన్ డాక్టర్ జి. వి. రావు కృషి అభినందనీయం అన్నారు. అనంతరం మోడరన్ అధినేత జివి రావు మాట్లాడుతూ..... గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు ప్రోత్సాహాన్ని ఇచ్చేలా మోడరన్ విద్యాసంస్థ కృషి చేస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు అవగాహనతో విద్యాభ్యాసన చేయాలని సూచించారు. ఇంటర్మీడియట్ ప్రిన్సిపల్ సి.హెచ్. రాజేష్ మాట్లాడుతూ... గత దశాబ్ద కాలంగా మోడరన్ జూనియర్ కాలేజ్ అకాడమిక్ మరియు పోటీ పరీక్షలలో కూడా రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించడం ఆనందదాయకమన్నారు. ఈ సందర్భంగా ఇంటర్ తర్వాత ఉండే వివిధ కోర్సులను సవివరంగా విద్యార్థులకు వాటి తల్లిదండ్రులకు తెలియజేశారు.డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... సమయపాలన సక్రమ ప్రణాళిక విజయానికి మార్గమని విద్యార్థులకు తెలిపారు. తమ చిన్నారులకు మెరిట్ అవార్డు దక్కడం పట్ల తల్లిదండ్రులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆప్సా అధ్యక్షుడు డి. సత్తిబాబు,వైస్ ప్రిన్సిపల్ పిఎస్



ప్రకాష్, అకాడమిక్ అడ్వైజర్ సిహెచ్ శ్రీనివాస్, మ్యాథ్స్ ఫ్యాకల్టీ జీ సతీష్ పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న అమలాపురం రూరల్ సిఐ ప్రశాంత్ కుమార్

నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో(అంబేద్కర్ కోనసీమ జిల్లా):అంబేద్కర్ కోనసీమ జిల్లా,అమలాపురం రూరల్ సిఐ ప్రశాంత్ కుమార్ మానవత్వం చాటుకున్నారు. ఉప్పలగుప్తం మండలం చల్లపల్లి పర్రపేటకు చెందిన కుంచె అనిల్ అనే వ్యక్తి కి శుక్రవారం రాత్రి లారి ఢీ కొని కాలు తెగి పడిపోవడంతో తీవ్ర గాయాలు అయి కాకినాడ లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వైద్యం చేయించేందుకు డబ్బులు లేక ఎదురు చూస్తూ ఆక్సిడెంట్ చేసిన లారిని ఆపి స్థానికులు ఆందోళన చేపట్టారు. ఆ సమయంలో అక్కడకు వెళ్లిన అమలాపురం రూరల్ సిఐ ప్రశాంత్ కుమార్ మానవత్వంతో ఆలోచించి ముందు బాధితుడికి వైద్యం చేయించండి అంటూ తన వంతు సాయంగా 20వేల రూపాయలు ఇస్తున్నాను ఎవరికి తోచిన సాయం వారు చేయండి అనడంతో అక్కడే ఉన్న యంఆర్ఓ 10 వేలు, ఎస్ఐ 10వేలు, స్థానిక నాయకులతో పాటు అందరూ ఎవరికి తొసిన సాయం వారు చేసి, రెండు లక్షల కు పైగా డబ్బులు పోగుచేసి గాయపడిన వ్యక్తికి వైద్యం కోసం అందించారు. లా అండ్ ఆర్డర్ కాపాడటమే కాకుండా మానవత్వంతో వ్యవహరించిన సిఐ ప్రశాంత్ కుమార్ తీరును అందరూ అభినందించారు.





## ఉచితంగా వైద్య శిబిరంలో పాల్గొన్న బాపట్ల ఎమ్మెల్యేనరేంద్రవర్మరాజు



బాపట్ల (నిజం చెప్పుతాం)బాపట్ల పట్టణం పాత బస్టాండ్ వద్ద గల అంజుమాన్ కాంప్లెక్స్ ప్రాంగణంలో బిగ్ టీవీ, ది అంజుమా ఏ ఇస్లామియా కమిటీ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరంలో పాల్గొన్న బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు , బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు , స్టేట్ మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు ఫరీద్ మస్తాన్ ,అంజుమాన్ కమిటీ అధ్యక్షులు రహీం జానీ ,మరియు అంజుమాన్ కమిటీ సభ్యులు తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార (పీజీఆర్ఎస్) కార్యక్రమం రద్దు..

### - జిల్లా కలెక్టర్ షణ్మోహన్

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఫిబ్రవరి 2:- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా కాకినాడ జిల్లాలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార (పీజీఆర్ఎస్) కార్యక్రమం రద్దుచేయడం జరిగిందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేయబడే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(పీజీఆర్ఎస్) కార్యక్రమం తూర్పు-పశ్చిమ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ పూర్తయ్యే వరకు ఈ కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి తెలిపారు. జిల్లాలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కోడ్ అమల్లో ఉన్నందున ప్రతి సోమవారం జిల్లాలో మండల స్థాయిలో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని ప్రజలు ఎవరైనా ఫిర్యాదు చేయదలిస్తే సంబంధిత సచివాలయంలో మీకోసం పోర్టల్ లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సూచించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

## శానాయపల్లి గ్రామంలో టూ వీలర్ బైక్ చోరీ



రేవల్లి మండల రిపోర్టర్ 01 (నిజం చెపుతాం) రేవల్లి మండలం శానాయపల్లి గ్రామంలో శివకుమార్ అనే వ్యక్తి గత నెలలో శివ మాల వేసినందున ప్రతిరోజు గ్రామంలోని హనుమాన్ టెంపుల్ కి వెళ్లి అక్కడే పూజ చేసుకొని పడుకునేవాడు అదేవిధంగా నిన్న 31.01. 2025 నాడు సాయంత్రం 6 గంటలకు హనుమాన్ టెంపుల్ కి వెళ్లి పూజ చేసుకున్న తర్వాత రాత్రి 9 గంటలకి గుడి ముందున్న చెట్టు కింద పల్సర్ బైక్ పార్క్ చేసి రాత్రి గుడిలో పడుకొని నిన్న ఉదయం 4 గంటలకి లేచి గుడి బయటకు వచ్చి చూడగా చెట్టు కింద ఉన్న %ఖూ 32 జ% 5531 నెంబర్ గల పల్సర్ బైకు కనిపించలేదు. శివకుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నామని రేవల్లి మండల ఎస్సై రాము తెలిపారు .

## గొల్లపల్లి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు కోసం అవగాహన కార్యక్రమం



రేవల్లి మండల రిపోర్టర్ 02 (నిజం చెపుతాం) రేవల్లి మండలం గొల్లపల్లి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు కొరకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది . కార్యక్రమంలో రేవల్లి మండల ఎస్సై రాము మాట్లాడుతూ గ్రామాలలో దొంగతనాలు మరియు ఇతరత్రా అసాంఘిక కార్యక్రమాలు జరిగినప్పుడు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వలన వారిని పట్టుకోవడానికి వీలుగా వుంటుందని, గ్రామంలో త్వరలోనే సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని, అందుకు గ్రామ ప్రజలు వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు సహకరించాలని గ్రామ ప్రజలను రేవల్లి మండల ఎస్సై రాము కోరడం జరిగింది.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక తాత్కాలిక వాయిదా



బాపట్ల జిల్లా కలెక్టర్ బాపట్ల (నిజం చెపుతాం)జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఆమలులో ఉన్నందున ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి నేడు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నామని కలెక్టర్ చెప్పారు. జిల్లాలోని ప్రజలు ఈ విషయాన్ని గమనించి సుదూర ప్రాంతాల నుండి అర్జీలు ఇవ్వడానికి ప్రజలు కలెక్టరేట్ కి రావద్దని ఆయన తెలియ జేశారు.

## జిల్లా సాయుధ పోలీసు బలగాలకు నిర్వహించిన “డీ మొబలైజేషన్” కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్



బాపట్ల (నిజం చెపుతాం)జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలోఏ.ఆర్ సిబ్బందిపాత్రకీలకం ,జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో ఏ.ఆర్ సిబ్బంది పాత్ర కీలకమని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపిఎస్ తెలిపారు. ఫిబ్రవరి 2 ఆదివారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ పెరేడ్ గ్రౌండ్ నందు జిల్లా సాయుధ పోలీసు బలగాలకు నిర్వహించిన “డీ మొబలైజేషన్” ముగింపు కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పరేడ్ పరిశీలన వాహనంలో వెళ్లి పోలీసు బలగాల ప్లటూన్లను పరిశీలించారు. ఆ తర్వాత ప్లటూన్ల నుండి గౌరవ వందనం స్వీకరించారు. పెరేడ్ మరియు బ్యాండ్ ను చాలా చక్కగా ప్రదర్శించారని సిబ్బందిని ఎస్పీ అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో పూర్తిస్థాయిలో సాయుధ బలగాలు ఉన్నాయన్నారు. ఏఆర్ సిబ్బందికి విధులలో నైపుణ్యం పెంపొందించడానికి ప్రతి సంవత్సరం మొబిలైజేషన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. జనవరి 20 వ తారీకు నుండి ఫిబ్రవరి 2 వ తారీకు వరకు ప్రతి ప్లేటున్ లో 40 మంది చొప్పున 8 ప్లేటున్ లతో “మొబిలైజేషన్” నిర్వహించడం జరిగిందన్నారు. ఉద్యోగంలో చేరే ముందు శిక్షణలో నేర్చుకున్న తర్ఫీదు అంశాలను మరోసారి గుర్తు చేసుకుంటూ మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దుకునేందుకు దోహదం చేస్తాయన్నారు. మొబలైజేషన్ కార్యక్రమంలో వృత్తి నైపుణ్యాల పెంపునకు ఇన్/అవుట్ డోర్ క్లాస్ లు, సర్వీస్ రూల్స్, అత్యాధునిక ఆయుధాలను ఎలా ఉపయోగించాలి, డ్రిల్, మార్చ్ ఫాస్ట్, మాబ్ కంట్రోల్, %ఎఖా% ఎస్కార్ట్స్, %ఖూూ%, బి.డి టీం, ప్రిజనర్స్ ఎస్కార్ట్, బందోబస్త్, మోటార్ వెహికల్ డ్యూటీలు తదితర అంశాలపై ప్రత్యేక తరగతులు నిర్వహించడం ద్వారా సిబ్బంది మంచి తర్ఫీదు పొందారని తెలిపారు. ఎక్కడైనా శాంతిభద్రతల సమస్యలు తలెత్తినప్పుడు వాటిని అదుపు చేయడానికి వెంటనే అక్కడికి సాయుధ బలగాలను పంపిస్తుంటామన్నారు. ఏ.ఆర్ సిబ్బంది సంక్షేమం కొరకు పలు చర్యలు తీసుకుంటున్నామన్నారు. సిబ్బంది ఆరోగ్యానికి పెద్ద పీఠ వేస్తూ అక్టోబర్ నెలలో మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించి సుమారు 400 మంది వరకు పోలీస్ సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించామని తెలిపారు. అదేవిధంగా మొబిలైజేషన్ లో భాగంగా సుమారు 300 మంది ఏఆర్ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించామని తెలిపారు. సిబ్బంది సమస్యలు పరిష్కరించేందుకు ప్రతి నెల చివరి శుక్రవారం ‘గ్రీవెన్స్ డే’ గా నిర్వహిస్తున్నామన్నారు. సిబ్బందిలో ఎవరికి ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే తగు చర్యలు తీసుకొని సత్వరం పరిష్కరిస్తానని భరోసా కల్పించారు. సబ్సిడీ తో కూడిన వస్తుసరుకులు పొందుటకు పోలీస్ వెల్ఫేర్ క్యాంటిన్ ను, షాపింగ్ కాంప్లెక్స్ ను రాబోయే రోజులలో ఏర్పాటు చేస్తామని తెలిపారు.సాధారణ బందోబస్తు విధుల నుండి శాంతిభద్రతల సమస్యల వరకు ఏ. ఆర్ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. మారుతున్న కాలానుగుణంగా వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవడంతో పాటు సమర్థవంతమైన విధుల నిర్వహణ కోసం శారీరకధృడత్వానికిఅధికప్రాధాన్యమివ్వాలన్నారు. ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ద వహించాలని, వృత్తి, వ్యక్తిగత క్రమశిక్షణను పాటించడంలో జిల్లా ఏఆర్ విభాగానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. పోలీసుశాఖ ప్రతిష్ట మరింత పెరిగేలా సాయుధ బలగాల పనితీరు ఉండాలని సూచించారు.పెరేడ్ గ్రౌండ్ ను అత్యంత సుందరంగా తీర్చిదిద్దడం మరియు మొబిలైజేషన్ ప్రక్రియలో కీలకంగా విధులు నిర్వర్తించిన అధికారులు, సిబ్బందిని, అలాగే పెరేడ్ ను క్రమశిక్షణతో చక్కగా నిర్వహించిన పెరేడ్ కమాండర్ ఆర్ఐ మౌలుద్దిన్ ను జిల్లా ఎస్.పి గారు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటుగా, ఏఆర్ డి.ఎస్.పి విజయ సారథి, బాపట్ల డిఎస్పి రామాంజనేయులు, సిసిఎస్ డీఎస్పీ - జగదీష్ నాయక్, డి.ఎస్.బి ఇన్స్పెక్టర్ నారాయణ, అడ్మిన్ ఆర్ఐ మౌలుద్దీన్, వెల్ఫేర్ ఆర్ఐ శ్రీకాంత్, ఆర్ ఎస్సై లు, ఇతర అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రేవల్లి మండలానికి సీసీ రోడ్లకు, డ్రైనేజీలకు నిధులు మంజూరు



రేవల్లి మండల రిపోర్టర్ 02 (నిజం చెపుతాం) రేవల్లి మండల కేంద్రం రైతు వేదికలో వాడల పర్వతాలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది. పర్వతాలు మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్న 7 గ్రామాలలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు రేవల్లి గ్రామానికి 15 లక్షల సీసీ రోడ్లు, 10 లక్షల డ్రైనేజీ, నాగపూర్ గ్రామానికి 8 లక్షల సీసీ రోడ్లు, చెన్నారం గ్రామానికి 10 లక్షల సీసీ రోడ్డు, 8 లక్షలు డ్రైనేజీ, చిర్కపల్లి గ్రామానికి 8 లక్షల డ్రైనేజీ, గొల్లపల్లి గ్రామానికి సిసి రోడ్డు 6 లక్షలు, డ్రైనేజీ 2 లక్షలు, కేశంపేట్ గ్రామానికి 8 లక్షలు సీసీ రోడ్లు, తల్పునూర్ గ్రామానికి డ్రైనేజీ 10లక్షలు, శానాయిపల్లి సిసి రోడ్డు 4 లక్షలు, డ్రైనేజీ 4 లక్షలు, మొత్తం 93 లక్షలు మంజూరు అయ్యాయని తెలిపారు.బాదేపల్లి సురేష్ గౌడ్ సోషల్ మీడియా కోడిగంటి రాంచందర్ యూత్ కాంగ్రెస్ అద్యక్షులు జమ్మి మల్లేష్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పదేళ్ల పరిపాలనలోట ఎస్సీ సబ్ప్లాన్ నిధులు రాలేదని ఎస్సీ వాడలను అభివృద్ధి చేయలేదని అన్నారు. ఇపుడు సియం రేవంత్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రజాపాలనలో ఎస్సీ వాడలను అభివృద్ధి చేస్తామన్నారు. నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే మేఘారెడ్డికి ఉమ్మడి మండలాల ఇంచార్జ్ సత్యశిల రెడ్డికి మండల ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో సుల్తాన్ హాలీ, చిర్కపల్లి గ్రామ అధ్యక్షులు పరశురాములు, గొల్లపల్లి గ్రామ అధ్యక్షులు భాస్కరరావు, కొంకలపల్లి గ్రామ అధ్యక్షులు బాలనాగయ్య, పగడాల రవి, కూర చందు, పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ సీసీ రోడ్ల అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణానికి నిధులు మంజూరు



గోపాల్పేట్ మండల్ రిపోర్టర్ తేదీ రెండు ఆదివారం (నిజం చెబుతాం) వనపర్తి జిల్లా గోపాలపేట్ మండలంలోని వివిధ గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి 1కోటి 7లక్షలు రూపాయల నిధులు మంజూరైనట్లు ఉమ్మడి గోపాల్ పేట్ మండలాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మంద సత్య శీల రెడ్డి కాంగ్రెస్ పార్టీ తెలిపారు.వనపర్తి నియోజకవర్గంలో గోపాల్ పేట్ మండలం లోని వివిధ గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి రెండు కోట్ల 1.7 లక్షల రూపాయల నిధులు మంజూరైనట్లు ఉమ్మడి గోపాల్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందా సత్య శీల రెడ్డి. జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కొంకి వెంకటేష్,టౌన్ టౌన్ అధ్యక్షులు శివన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి ఆయన విలేఖరులతో మాట్లాడారు.మండలం లోని గోపాల్ పేట్ మండల కేంద్రానికి 25 లక్షలు,బుద్ధారం గ్రామానికి 12 లక్షలు,పోల్కెపాడు గ్రామానికి 15 లక్షలు సాకలపల్లి గ్రామానికి5 లక్షలు,తాడిపర్తి గ్రామానికి 5లక్షలు, చెన్నూరు గ్రామానికి 5 లక్షలు,మున్ననూరు గ్రామానికి 5 లక్షలు, జయన్న తిరుమలాపురం గ్రామానికి 5 లక్షలు,ఎదుట్ల గ్రామానికి 10 లక్షలు ఏదుల మండలానికి 15 లక్షలు, అనంతపురం గ్రామానికి 5 లక్షలు,చొప్పున మంజూరైనట్లు తెలిపారు. నిధులు మంజూరు చేసిన పంచాయతీరాజ్ %డ% గ్రామీణ అభివృద్ధి మంత్రి సీతక్క గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఎమ్మెల్యే మాజీ మంత్రి గ్రామాలను అభివృద్ధి చేసిన దాఖలాలు లేవని అన్నారు.గోపాల్ పేట్ మండలంలోని సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి నిధుల మంజూరుకు కృషి చేస్తా అన్నారు. సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పర్వతాలుయాదవ్,యూత్ కాంగ్రెస్ జిల్లా ఆర్టిఐ చైర్మన్ కొంకి రమేష్,మండల ఊధ్యక్షులు సుధాకర్ రావు, టౌన్ యుత్ కాంగ్రెస్ అధ్యక్షులు యం.డి బాలపీరు,మాజీ ఎంపిటిసి మేస్త్రి బాలయ్య,మాజీ ఎంపీపీ చంద్రశేఖర్,కాంగ్రెస్ పార్టీ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్,కర్రోళ్ల శ్రీరాములు, కవెల రాములు, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## జనాభా ప్రాతిపాధికాన బీసీలకు సీట్లు కేటాయించాలి

### - జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బండారు వెంకట రమణ



మరిపెడ మండల, పట్టణ కమిటీల నియామకం డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ ఫిబ్రవరి 02 నిజం న్యూస్ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు జనాభా ప్రాతిపాధికన సీట్లు కేటాయించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బండారు వెంకట రమణ అన్నారు, మరిపెడ మండల కేంద్రములో జరిగిన మండల కమిటీ ఎన్నిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు,మండల అధ్యక్షులు గా దిగజర్ల ముఖేష్, ప్రధాన కార్యదర్శిగా మామిడాల మునేష్, మరిపెడ పట్టణ కమిటి అధ్యక్షులు గా దేవరశెట్టి లక్ష్మీనారాయణ లను నియమించి నియామాక పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ జనాభాలో అత్యధికంగా వున్న బీసీ లకు చట్ట సభల్లో అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు, వచ్చే స్థానిక ఎన్నికల్లో బీసీ లకు జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు కేటాయించి తగు స్థానాల్లో పోటీ చేసేలా అవకాశం కల్పించి బీసీ లకు సమచిత న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు,ఈ కార్యక్రమం లో పాల్గొన్న రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు టి. మురళీధర్ స్వామి, జిల్లా నాయకులు తోట లాలయ్య, గంధసిరి కృష్ణ, గంగరబోయిన రమేష్ లు కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేసారు.

# సి కత్తిగూడెం ర్యాంప్‌లో అక్రమాలు జరిగాయా?




- విజిలెన్స్ అధికారులు ఏమి తేల్చుతారు?
- సిక్రెట్ సర్వే లో ఏం తేలింది
- అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికి రైజింగ్ కాంట్రాక్టర్ ఎందుకు విశ్వ ప్రయత్నాలు చేశారు ?లు జరిగాయా?



**ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో,ఫిబ్రవరి2,(నిజం చెపుతాం)**చర్ల మండలం సి కత్తిగూడెం మితిమీరిన అక్రమాలు చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది... ఇందుకు ప్రధాన కారణం శనివారం ఆదివారం జరిగిన విజిలెన్స్ తనిఖీలు అనే చెప్పాలి.... తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లా, మండలంలోని ఇసుక ర్యాంపులో విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేపట్టారు... ఇందులో భాగంగా చర్ల మండలంలో గల సి కత్తిగూడెం ఇసుక ర్యాంప్ లో ముమ్మర తనిఖీలు చేపట్టినట్లు తెలుస్తోంది.అయితే అధికారులు సి కత్తిగూడెం ర్యాంప్ లో మితిమీరిన అక్రమాలు జరిగాయని తేల్చి చెప్పినట్లు సమాచారం.అయితే ఆ విషయాన్ని పక్కదారి పట్టించుకునేందుకు రైజింగ్ కాంట్రాక్టర్ మరియు ఓ బడా నేత విశ్వ ప్రయత్నాలు చేసినట్లు తెలిసింది..అందులో భాగంగానే మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలతో ఫోన్ కాల్స్ చెయించినట్లు వినికిడి.ఎందుకు అంతా విశ్వ ప్రయత్నాలు చేశారా? అని ఆరా తీస్తే సి కత్తిగూడెం ర్యాంప్ పేరిట అనేక అక్రమాలు చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది.... ర్యాంప్ మంజురైన 5 నెలల వ్యవధిలో సదరు



విజిలెన్స్ అధికారులు తమ విధులు సక్రమంగా నిర్వహిస్తే సి కత్తిగూడెం ర్యాంప్ మూసి వేస్తారనే ప్రచారం బలంగా సాగుతోంది.నిబంధనలు అతిక్రమించిన సదరు రైజింగ్ కాంట్రాక్టర్ పరిమితికి మించి ఇసుక తవ్వినట్లు విశ్వసనీయ సమాచారం.... తనకు కేటాయించిన సరిహద్దుల్లో ఇసుక లేకపోయినప్పటికీ హద్దుమీరి పక్క ఉన్న

కాంట్రాక్టర్ వెలికితీసి క్వాంటిటీని చూసి విజిలెన్స్ అధికారులు విస్తుపోయినట్లు తెలిసింది! ఏంటి ఈ పరిస్థితి అని విధులు నిర్వహిస్తున్న సదరు టిజిఎండీసి అధికారులు ప్రశ్నిస్తే సమాధానం లేకుండా పోయినట్లు తెలుస్తోంది..




### అధికారులు ఏం రిపోర్టర్ ఇస్తారో వేచి చూడాల్సిందే!...

సి కత్తిగూడెం ర్యాంప్ ను తనిఖీలు చేసిన అధికారులు ఉన్నది ఉన్నట్లు జరిగినట్లు పై అధికారులకు రిపోర్ట్స్ ఇస్తారా? లేక రైజింగ్ కాంట్రాక్టర్ ట్రాప్ లో పెడతారా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.ర్యాంపులో సర్వేలు నిర్వహించిన సర్వే నంబర్ లో ఇసుకను తవ్వి తరలించినట్లు తెలుస్తోంది...మరి ఈ రిపోర్ట్ సదరు తనిఖీ అధికారులు ముఖ్యమంత్రికి విన్నవిస్తారా? లేదా అనేది సందేహంగా మారిందనే చెప్పాలి!

### ఎమ్మార్వోకి ఏం తెలియదంటా!...

మండల మెజిస్ట్రేట్ అయిన అధికారి ఎటువంటి సమాచారం ఇవ్వకుండా విజిలెన్స్ అధికారులు మండలంలో తనిఖీలు చెపట్టడం అనేక అనుమానాలకు తావు నిస్తోందనే చెప్పాలి.సదరు ఇసుక కాంట్రాక్టర్లుతో కుమ్మక్కైన అధికారులు రైజింగ్ కాంట్రాక్టర్ అక్రమాలకు వంత పాడుతూన్నారనే ఆరోపణలు సర్వత్రావ్యక్తమవుతున్నాయి.ఇప్పటికైనా అధికారులు స్పందించి సి కత్తిగూడెం ర్యాంప్ లో జరిగిన అక్రమాలపై విచారణ జరిపించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ఎక్సైజ్ శాఖ అండదండలతో యానాం మందు ... ఆంధ్రా బాటిల్ లో..!

**- నదీ మార్గంలో పడవల ద్వారా అక్రమ మద్యం రవాణా...**

నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో(అంబేద్కర్ కోనసీమ జిల్లా):అమలాపురం డివిజన్ లో అక్రమ మద్యం ఏరులై పారుతోంది. అసలు కన్నా కొసరు ఎక్కువ అన్న చందంగా ప్రతి బెల్ట్ షాపునకు చాపకింద నీరులా చేరుతోంది. డబ్బు అక్రమ సంపాదనే లక్ష్యంగా పావులు కదుపుతూ క్వార్టర్ సీసాలు మొదలు ఫుల్ బాటిళ్ల వరకు యథేచ్ఛగా మద్యాన్ని కల్తీ చేస్తూ లక్షల్లో ఆర్జిస్తున్నారన్న చర్చ కోనసీమ వ్యాప్తంగా వ్యక్తం అవుతోంది. కేంద్రపాలితమైన యానాం నుంచి ఎక్కువగా అక్రమ మద్యం రవాణా భారీగా జరుగుతుంది. యానాం నుంచి నదీ మార్గంలో పడవల ద్వారా అక్రమంగా మద్యం రవాణా జరుగుతుంది. మద్యం బాటిల్స్‌కు స్థానిక బ్రాండెడ్ లేబుల్స్ అంటించడమే కాకుండా ప్రభుత్వ మద్యం దుకాణంలోనే అధిక ధరలకు సేల్స్‌మెన్స్ విక్రయిస్తూ, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. యానాం మద్యం బాటిల్స్ పై ఉన్న ఎంఆర్‌పీ లను తొలగించి, పేరు మార్చి నకిలీ లేబుల్ వేసి షాపులకు విక్రయిస్తున్నారు. ఎక్సైజ్ శాఖ అధికారుల నిఘా, నియంత్రణ లేకపోవటంతో అక్రమ మద్యం ఏరులై పారుతుంది . ఎక్సైజ్ పోలీసులు డబ్బులు తీసుకుని లిక్కర్ మాఫియా కు అండగా ఉంటున్నారని, కలెక్టరేట్లో గ్రీవెన్స్ లో పిర్యాదులు కూడా రావటం గమనార్హం.

## దేశంలోనే ఏపీలో ఉద్యోగులకు 25 వేల కోట్ల బకాయిలు

**- తక్షణమే ఒక డిఏ ప్రకటించాలి**
**- సమస్యలపై ఉన్నత స్థాయి ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలి**
**- ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సూర్యనారాయణ..**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు)ఫిబ్రవరి 2:-దేశ చరిత్రలోనే ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు 25 వేల కోట్ల రూపాయలు పేరుకుపోయిన బకాయిలు ఉన్నాయని అందువల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని తమకు బకాయిపడిన మూడు డీఎలలో ఒకటి తక్షణమే ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కేఆర్ సూర్యనారాయణ పేర్కొన్నారు. తమ ఉద్యోగ సమస్యలపై పరిష్కరించేందుకుగాను ఒక ఉన్నత స్థాయి ట్రిబ్యునల్ నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం కాకినాడలోని అంబేద్కర్ భవన్లో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కాకినాడ జిల్లా మూడవ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఉద్యోగ సమస్యలకు సంబంధించి విషయాలను సూర్యనారాయణ విలేకరులకు తెలియజేశారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రతినెల ఉద్యోగులకి సుమారు 6500 కోట్ల




రూపాయలు నెలకు వేతనాలు ఇవ్వాల్సి వస్తుందని ఇవే కాకుండా ఇంకా రకాల బెనిఫిట్లు రావాల్సి ఉందని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై తమకు పూర్తిగా అవగాహన ఉన్నందువల్ల బకాయిపడిన మూడు డీఏలలో ఒకటి ప్రకటించి ఉద్యోగులలో ఆశలు చిగురింప చేయాలన్నారు. అలాగే ఉద్యోగుల వేతనం సంబంధించి ప్రతినెల వేతనము ఇచ్చేలాగా చెల్లింపులపై చట్టబద్ధత చేయాలని కోరారు ఈ విషయంపై 2023 జనవరి 19న గవర్నరును కలిసి ఉద్యోగుల వేతనాలకు చట్టబద్ధత చేయాలని కోరడంతో కొన్ని ఉద్యోగ సంఘాలు తమల్ని పలు రకాలు ఇబ్బందులు గురిచేశాయన్నారు. గత ఏడాది నవంబర్లో బడ్జెట్ సమావేశాల్లో తాము చెప్పిన విధంగానే



ఉద్యోగులకు 25 వేల కోట్ల బకాయిలు ఉన్నాయని సభ దృష్టికి ప్రభుత్వం తీసుకువచ్చిన అంశాన్ని ప్రస్తావించారు. అలాగే 14వ వేతన సవరణ అధ్యయనం కమిషన్ను రిటైర్డ్ హైకోర్టు జడ్జి నేతృత్వంలో నియమించాలన్నారు. అలాగే ఎప్పటినుంచో ఉన్న సర్వీస్ నిబంధనలను మార్పు చేసేలా చట్ట సవరణ చేయాలని సూర్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం రమేష్ కుమార్, కాకినాడ జిల్లా అధ్యక్షులు ఎంవిఎస్ఎన్ జగన్నాథం, జిల్లా కార్యదర్శి జ్యోతుల రాంబాబు, ఉద్యోగ సంఘ నాయకులు సిహెచ్ పాపారావు, ప్రభుత్వ ఉద్యోగ సంఘాలకు చెందిన నాయకులు తదితరులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## వాట్సాప్ లో బస్ టికెట్లు బుక్ చేసుకున్న వారిని అనుమతించండి: రాష్ట్ర ప్రభుత్వం




నిజం న్యూస్ స్పెషల్ బ్యూరో(అమరావతి):ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన వాట్సాప్ ఆధారిత సేవల్లో భాగంగా ఆర్టీసీ బస్ టికెట్లను వాట్సాప్ ద్వారా బుక్ చేసుకున్న ప్రయాణికులను బస్సుల్లో అనుమతించాలని రాష్ట్ర ప్రభుత్వం యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేసింది. దూరప్రాంత బస్ సర్వీసులు అన్నింటా వాట్సాప్ ద్వారా టికెట్ బుకింగ్ కు అవకాశం కల్పించినట్లు పేర్కొంది. దీనిపై క్షేత్రస్థాయి సిబ్బందికి అవగాహన కల్పించాలని అన్ని జిల్లాల అధికారులు, డిపో మేనేజర్లకు ఆదేశాలిచ్చింది.

## డాకుతండా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా బిక్షపతి నాయక్

సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి2,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని డాకు తండా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా కరంటోత్ బిక్షపతి,ఉపాధ్యక్షులుగా కే లోతు బాపూజీ,ప్రధాన కార్యదర్శిగా కే బాలకృష్ణ,సెక్రటరీ జనరల్ సెక్రెటరీ లుగా భజన్ నాయక్,మోత నాయక్,కోశాధికారి గోపాల్,కార్యవర్గ సభ్యులు శివ,రాజు,లాలు నాయక్, తను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా కార్యదర్శి కరెంటోతు బిక్షపతి నాయక్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కరెంటోతు శ్రీనివాస్ నాయక్,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు కృష్ణ నాయక్,మాజీ ఎంపీటీసీ బన్సీలాల్,దశరథ నాయక్,కేలోతు దూత,కేలోతు శ్రీను,భాస్కర్




నాయక్,శంకర్,నాయక్,రవి నాయక్,లాలు,వీరాలాల్,రవీందర్ నాయక్,చిన్న వినోదు,పెద్ద వినోద్,తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ప్రారంభమైన శ్రీ మార్కండేశ్వర దేవస్థానం జాతర

సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి2,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం లో నిర్వహిస్తున్న శ్రీ మార్కండేశ్వర దేవస్థానం 26వ వార్షికోత్సవ జాతర అంగరంగ వైభవంగా ప్రారంభమైంది.ఇందులో భాగంగా స్వామివారికి అభిషేకం అనంతరం నవగ్రహ పూజ,యజ్ఞలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని దేవస్థానం కమిటీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం అధ్యక్షులు,కమిటీ భక్తులు ప్రజలు తదితరులు,పాల్గొన్నారు



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## ర్ణాటక 'చివరి మావోయిస్టు' లక్ష్మీ లొంగుబాటు

**మొదటిపేజీ తరువాయి..**

కర్ణాటక మావోయిస్టు రహిత రాష్ట్రంగా మారిందని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో రాష్ట్రంలో చివరి మావోయిస్టుగా భావిస్తోన్న లక్ష్మీ.పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఉడుపి పోలీసు ఉన్నతాధికారుల ముందు సరెండరైన ఆమె ఆర్థిక సాయం అందించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారులక్ష్మీ స్వగ్రామం కుందపుర తాలుకాలోని మచ్చట్టు దాదాపు ఇరవై ఏళ్ల క్రితం కుటుంబాన్ని విడిచి అజ్ఞాతంలోకి వెళ్లిపోయింది. అనంతరం నక్సలైట్ అజెండాతో పనిచేయడం ప్రారంభించింది. సమీప ప్రాంతాల్లో మావోయిస్టు సాహిత్యం ప్రచారం చేయడంతోపాటు పోలీసులపై దాడి ఘటనలతో ఆమెపై గతంలో మూడు కేసులు నమోదయ్యాయి చాలా ఏళ్లుగా ఏపీలో తలదాచుకున్నట్లు సమాచారం. ఇటీవల లొంగిపోవాలని నిర్ణయించుకున్న లక్ష్మీ సరెండర్ కమిటీ సభ్యుడు, గతంలో లొంగిపోయిన ఆమె భర్త సలీంతో కలిసి ఉడుపి పోలీసుల ముందుకు వచ్చి సరెండర్ అయ్యారు.రాష్ట్రాన్ని మావోయిస్టు రహిత రాష్ట్రంగా మార్చేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా సరెండర్ కమిటీ ఏర్పాటు చేసింది. దీంతో లొంగిపోయే వారికి మార్గం సుగమం కావడంతో ఇటీవల అనేక మంది మావోలు జనజీవన స్రవంతిలో కలిసిపోయారు. రెండురోజుల క్రితమే శృంగేరి తాలూకా కిగ్గా గ్రామానికి చెందిన మావోయిస్టు నాయకుడు రవీంద్ర నెమ్మార్ చిక్కమగళూరులో అధికారుల ముందు లొంగిపోయాడు. రాష్ట్రాన్ని మావోయిస్టు రహితంగా మార్చేందుకు కృషి చేసిన 22 మంది పోలీసు అధికారుల బృందానికి చీఫ్ మినిస్టర్ మెడల్ ఇవ్వనున్నట్లు సీఎం ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే.

## కేంద్రంపై యుద్ధం ప్రకటించి రాష్ట్రానికి నిధులు సాధించాలి: మహేశ్ కుమార్ గౌడ్

**మొదటిపేజీ తరువాయి..**

హైదరాబాద్: కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం జరిగిందని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ నిరసన చేపట్టింది. హైదరాబాద్లోని ట్యాంక్బండ్పై అంబేద్కర్ విగ్రహం వద్ద చేపట్టిన నిరసన కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్గౌడ్తో పాటు పలువురు పార్టీ నేతలు, కార్యకర్తుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేశ్కుమార్ గౌడ్ మాట్లాడుతూ... సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా మోదీ సర్కార్ వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. దేశాభివృద్ధికి తెలంగాణ రాష్ట్రం ఎంతో సహాయపడుతుంటే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రం పట్ల వివక్ష చూపిందన్నారు. కేంద్రం వివక్షను ప్రజాక్షేత్రంలోనే ఎండగట్టాలని పార్టీశ్రేణులకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టులకు సాయం చేయాలని పలుసార్లు కేంద్రానికి నివేదికలు ఇచ్చినా పట్టించుకోలేదన్నారు." నిధుల కేటాయింపుల్లో రాష్ట్రానికి ఏటా అన్యాయం జరుగుతోంది. జీడీపీలో రాష్ట్ర వాటా 5 శాతం ఉన్నా తెలంగాణకు ఎప్పుడూ మొండిచేయే. కేంద్రంపై యుద్ధం ప్రకటించి రాష్ట్రానికి నిధులు సాధించాలి. అన్ని పార్టీలు ఏకమై కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలి. కేంద్రంపై పోరాటానికి భారాస కూడా కలిసి రావాలి" అని మహేశ్ కుమార్గౌడ్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ వివక్షతను రాష్ట్ర ప్రజలంతా ఖండించాలని మంత్రి సీతక్క కోరారు. మంత్రి పొన్నం ప్రభాకర్,సీనియర్ నేతలు షబ్బీర్ అలీ, చిన్నారెడ్డి తదితరులు నిరసనలో పాల్గొన్నారు.

## మోస్ట్ ఫ్రెండ్లీ బడ్జెట్ ఇది- ప్రధాని మోదీ

దేశ చరిత్రలోనే అత్యంత ఫ్రెండ్లీ బడ్జెట్ ఇదేనని మధ్యతరగతి ప్రజలు చెబుతున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీస్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి రూ.12 లక్షల వరకు ఆదాయం ఉన్నవారికి ఇంత ఉపశమనం ఎప్పుడూ లభించలేదన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో దిల్లీలో నిర్వహించిన ప్రచార సభలో తాజా బడ్జెట్ను ప్రస్తావిస్తూ ప్రధాని మోదీ ఈమేరకు ప్రసంగించారు. ఆపను దిల్లీకి ఆపదగా పేర్కొంటూ 'ఆప్-ది' ప్రభుత్వం 11 ఏళ్లు వృథా చేసిందని విమర్శించారు.నెహ్రూ కాలంలో ఎవరికైనా రూ.12 లక్షల జీతం ఉంట. అందులో పావువంతు పన్నుకి వెళ్లేది. ఒకవేళ నేడు ఇందిరా గాంధీ పాలన ఉంటే.. అదే జీతానికి రూ 10 లక్షలు పన్ను చెల్లించాల్సి వచ్చేది. 12 ఏళ్ల క్రితం కాంగ్రెస్ హయాంలో కూడా ఆ మొత్తానికి రూ. 2.60 లక్షలు ట్యాక్స్ గా పోయేది. కానీ, ఇప్పుడు ఆ పరిస్థితి లేదు" అని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. పేదలు, రైతులు, యువత, మహిళల సాధికారతకు మోదీ ఇచ్చిన గ్యారంటీలను ఈ బడ్జెట్ నెరవేరుస్తుందన్నారు.ఆప్ నేతలు పార్టీని వీడుతున్నారని, ప్రజల్లో పార్టీపై ఎంత ఆగ్రహం ఉందో వారు గ్రహించారని పేర్కొన్నారు ఈసారి దేశ రాజధానిలో డబుల్ ఇంజిన్ సర్కారు ఏర్పడుతుందని ధీమా వ్యక్తం చేశారు.భాజపాపై కేజ్రీవాల్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు.తాము మురికివాడలను కూల్చేయబోమని, పథకాలను నిలిపివేయబోమని తెలిపారు ఈనెల 8న కాషాయ పార్టీ విజయం సాధిస్తుందని, వచ్చే నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని మహిళలకు రూ. 2500 పంపిణీ ప్రారంభిస్తామని చెప్పారు.

## సామాజిక న్యాయం కోసమే ఈ సర్వే




ఈ నేపథ్యంలో, మంత్రివర్గ ఉపసంఘం చైర్మన్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. మంత్రివర్గ ఉపసంఘానికి కులగణన సర్వే నివేదిక అందిందని వెల్లడించారు. దేశంలో ఎక్కడా ఇటువంటి సర్వే జరగలేదని చెప్పారు. ఇంత భారీ ప్రక్రియను సజావుగా, కచ్చితత్వంతో నిర్వహించినందుకు సీఎస్ శాంతికుమారి, ఇతర ఐఏఎస్ అధికారులకు, జిల్లా కలెక్టర్లకు, సర్వేలో పాల్గొన్న ఎన్యూమరేటర్లకు ధన్యవాదాలు తెలుపుతున్నామని పేర్కొన్నారు. 50 రోజుల్లోనే సర్వే పూర్తి చేశామని, కులగణన సర్వే నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెడతామని తెలిపారు. రాహుల్ గాంధీ ఆశయం మేరకే సామాజిక, కులగణన సర్వే చేపట్టామని తెలిపారు. దేశంలో బీసీ జనాభా లెక్కించాలనేది రాహుల్ ఆశయమని అన్నారు. సామాజిక న్యాయం కోసమే ఈ సర్వే అని, వెనుకబడిన వర్గాలకు న్యాయం చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ఆకాంక్ష అని వెల్లడించారు. **మొదటిపేజీ తరువాయి..**

# రక్షణ బడ్జెట్ విశిష్టతను అర్థం చేసుకోవాలి

**మొదటిపేజీ తరువాయి..**
**- ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్**

ఇంటర్నెట్డెస్క్ కేంద్ర ప్రభుత్వం ఎప్పుడూ రక్షణ వ్యయాల్లో కోత విధించలేదని. అదే సమయంలో పింఛన్లు, కొనుగోళ్లను కూడా తగ్గించలేదని ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ పేర్కొన్నారు.బడ్జెట్ అనంతరం ఆమె ఓ ఛానెల్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కీలక విషయాలను వెల్లడించారు.మేము వారిపై చాలా శ్రద్ధ చూపించాం ఈ సారి కూడా డిఫైన్స్ బడ్జెట్తో ఎటువంటి సమస్య లేదు. దాని విశిష్టతను మీరు అర్థం చేసుకోవాలి. మనం ఏదైనా ఆర్డర్ ఇస్తే దానికి ఇన్స్టాల్ మెంట్లు చెల్లించాల్సి ఉంటుంది. ఇది సుదీర్ఘ కాలం కొనసాగుతుంది. రక్షణ కానుగోళ్లలో దాదాపు 60 శాతం భారత్లో తయారైనవే అన్న విషయాన్ని మనం గుర్తించాల్సి ఉంటుంది. ప్రస్తుత్వం దేశీయ అవసరాల కోసమే కాదు. ఎగుమతుల కోసం కూడా పరికరాలను తయారు చేస్తున్నాం. ఎక్స్పోర్టుల ద్వారా రూ.25 వేల కోట్లు సంపాదించాము" అని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు.రక్షణ బడ్జెట్ కింద రూ.6,81.210 కోట్లను ప్రతిపాదించారు. 2024-25 బడ్జెట్ కేటాయింపులతో పోలిస్తే ఇది 9.53 శాతం అధికం సవరించిన అంచనాల (రూ.6 41 లక్షల కోట్ల)తో పోలిస్తే 6.2 శాతం ఎక్కువ తాజా కేటాయింపుల్లో కొత్త ఆయుధ వ్యవస్థల కొనుగోలుకు పెద్దపీట వేశారు. స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ)లో రక్షణ కేటాయింపులు 1.91 శాతంగా ఉన్నాయి. మూలధన వ్యయం కింద రూ. 1.8లక్షల కోట్లను కేంద్రం కేటాయించింది. కొత్త ఆయుధాలు, విమానాలు, యుద్ధనౌకలు, ఇతర సైనిక హార్డ్వేర్ కొనుగోలుకు ఈ సొమ్మును వెచ్చిస్తారు.

# సమాజానికి అవసరమైన చిత్రం ది అవార్డ్ 1996

హైదరాబాద్,ఫిబ్రవరి 2(నిజం చెపుతాం): దేశానికి రైతన్న ఎంత ముఖ్యమో.. దేహానికి నేతన్న అంతే ముఖ్యం. అలాంటి చేనేత రంగంలో ప్రతిభా వంతులైన కళాకారులు దళారుల చేతుల్లో ఎలా మోసపోతున్నారనే కథాంశంతో భూదాన్ పోచంపల్లికి చెందిన యువ దర్శకుడు బడుగు విజయ్ కుమార్ దర్శకత్వం వహించిన చిత్రం "ది అవార్డ్ 1996" పలు యదార్థ సంఘటన ఆధారంగా మెగా మేజ్ ఎంటర్ టైన్మెంట్స్ పతాకంపై శ్రీకాంత్ సి సమర్పణలో చిరందాసు ధనుంజయ్ నిర్మించిన ఈ చిత్రం విడుదలకు సిద్ధమైంది.ఈ సందర్భంగా హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో సురేష్ ప్రొడక్షన్స్ అధినేత సురేష్ బాబు చేతుల ది అవార్డ్ ట్రైలర్ ను విడుదల చేశారు. ట్రైలర్ ఆద్యంతం వీక్షించిన సురేష్ బాబు గారు... దర్శక నిర్మాతలు, నటీనటులు, సాంకేతిక నిపుణులను అభినందించారు.ఈ సందర్భంగా సురేష్ బాబుగారు మాట్లాడుతూ... ది అవార్డు 1996 ట్రైలర్ చాలా బాగుంది.మంచి హృదయంతో ఈ సినిమా తీశారు. చేనేత కళాకారులు, వారి సమస్యలను సమాజానికి చూపించాలనుకోవడం అభినందనీయం. సోషల్ రిలవెంట్ టాఫిక్ ఇది, ప్రేక్షకులకు తప్పకుండా నచ్చుతుంది అన్నారు.అనంతరం చిత్ర యూనిట్ కు సంబంధించిన ఇతర వివరాలను సురేష్ బాబు గారు అడిగి తెలుసుకున్నారు. తమ మూవీ ట్రైలర్ ను సురేష్ బాబు విడుదల చేయడం పట్ల నిర్మాత ధనుంజయ్ ఆనందం వ్యక్తం చేశారు. ఎంతో అనుభవం ఉన్న నిర్మాత సురేష్ బాబుకు ట్రైలర్ నచ్చడం సినిమా గురించి అడిగి తెలుసుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.ట్రైలర్ కంటే సినిమాలో ప్రేక్షకులకు ఆకట్టుకునే ఎన్నో అంశాలున్నాయన్నారు.త్వరలోనే ది అవార్డ్ ను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తామని తెలిపారు.ఈ చిత్రంలో శివరామ్ రెడ్డి,సాయి చందన జంటగా నటించగా బన్నీ అభిరన్ కీలక పాత్ర పోషించారు. ప్రశాంత్ మార్క్ సంగీతాన్ని అందించగా



లింగా గౌడ్ సినిమాటోగ్రాఫర్ గా పనిచేశారు.రాజ్ చెన్నూరి,పవన్ ఎడిటింగ్ చేశారు.

# ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సిసి రోడ్లు...

సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి2,(నిజం చెపుతాం):మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సంస్థాన్ నారాయణపురం మండలం మల్లారెడ్డిగూడెం గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద 10 లక్షల రూపాయలతో సిసి రోడ్ల నిర్మాణము చేపట్టడం జరిగింది.గ్రామీణ ప్రాంతాలలో సిసి రోడ్లు నిర్మాణమునకు కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయించి అభివృద్ధి పనులను చేపట్టటం ఆశించేదగ్గ విషయమని.ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్లు తెల్ల రేషన్ కార్డులు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు భరోసా 4 సంక్షేమ పథకాలను ప్రజలకు రైతాంగానికి అందించడానికి కృషి జరుగుతా ఉన్నదని ఇటి పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా మాట్లాడుతూ చెప్పారు.పేదల ప్రభుత్వం పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చి అమలుపరుస్తున్న చరిత్ర కాంగ్రెస్ పార్టీ దేనిని ఈ సందర్భంగా మాట్లాడుతూ చెప్పారు.ఇట్టి సిసి రోడ్లను భూమి పూజ చేసి ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమములో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కరంటుత్ శ్రీనివాస్ నాయక్,డిసిసి ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ,డిసిసి కార్యదర్శులు నోముల మాధవరెడ్డి,ఏపూరి సతీష్,జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ డైరెక్టర్ పానుగోతు బాలు నాయక్,సీనియర్ నాయకులు జినుకల మారయ్య,గ్రామ శాఖ అధ్యక్షులు నర్రి ఐలయ్య,సీనియర్ నాయకులు కర్తల సాయిలు,వీరమల్ల స్వామి గౌడ్, చలమల నరసింహారెడ్డి,ఐతరాజు



రాములు,సిరి పంగి మార్కండేయులు,పందుల లింగస్వామి,పందుల మహేష్,డోద అంజిరెడ్డి,ఐతరాజు శ్రీనివాస్,సిరిపంగి గోపాల్,తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థినిలకు ఎగ్జామ్ కిట్స్ పంపిణీ,విద్యార్థినిలకు పరీక్షల అవగాహన సదస్సు ...

సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి2,(నిజం చెపుతాం):కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో పదవ తరగతి లో ఉత్తమ విద్యార్థినికి సొంత ఖర్చులతో చదివిస్తాము బద్దుల అరవింద్ మిత్రులు నారాయణపురం మండల కేంద్రంలో కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో గ్రామానికి చెందిన బద్దుల అరవింద్(అడ్వకేట్) 8వ వర్ధంతి సందర్భంగా మిత్రులు పవర్ యూత్ సభ్యులు ఏర్పాటు చేసినటువంటి సరస్వతి మాత దేవాలయంలో విగ్రహానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం పదవ తరగతి విద్యార్థినిలకు సుధీర్ బికుమాండ్ల గురువు చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్,కామర్స్ మేనేజ్మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్చే అవగాహన సదస్సు నిర్వహించారు.అనంతరం 10 పదవ తరగతి విద్యార్థినిలకు ఎగ్జామినేషన్ కిట్స్ పంపిణీ చేశారు.కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో 10 వ పదవ తరగతి ఉత్తమ విద్యార్థినికి సొంత ఖర్చులతో చదివిస్తాము అన్నారు.ఈ కార్యక్రమంలో పవర్ యూత్ అధ్యక్షులు ఉప్పల నాగరాజు,కొండ శ్రీకాంత్ గౌడ్,సికిలమెట్ల శివప్రసాద్,విడెం సాయి కుమార్,కొమిశెట్టి రవి,బచ్చనగోని కిరణ్,రాపర్తి నిఖిల్,నార్సింగి బాలు,సికిలమెట్ల శశికాంత్,ఏలే సుభాష్, ఉపాధ్యాయనీలు,విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా కొంపెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం...

మునుగోడు ఫిబ్రవరి 02 (నిజం న్యూస్): మునుగోడు మండలం కొంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1999- 2000 పదో తరగతి బ్యాచ్ రజతోత్సవ వేడుకలు- పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. 25 ఏళ్ల కిందట పదవ తరగతి పూర్తి చేసి వివిధ ప్రాంతాలలో స్థిరపడిన వారంతా తిరిగి కొంపెల్లి పాఠశాలను సందర్శించి ఎంతో ఆనందంగా గడిపారు. తాము చదివిన పాఠశాలను, పాఠశాల గదులను సందర్శించి సందడి చేశారు. ఆ రోజుల్లో తాము కూర్చున్న బెంచీలలో కూర్చొని ఆనందాన్ని వ్యక్తం చేశారు. తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులకు పూలు చల్లుతూ స్వాగతం ఘనంగా స్వాగతం పలికారు. తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులతోనే తిరిగి పాఠాలు బోధింపజేసుకుని అనుభూతిని పొందారు. వేడుకలకు అప్పటి ప్రధానోపాధ్యాయులు కుకునూరు రంగారెడ్డి, ఉపాధ్యాయులు ముచర్ల శ్రీనివాస్, సోమవరపు రాములు, దేవరశెట్టి జనార్దన్ గారు, రామ సహాయం అశోక్ రెడ్డి, అటెండర్ రాములు హాజరయ్యారు. సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ .. పాఠశాలతో తమకున్న అనుబంధం, చదువుకున్న రోజులలో పాఠశాలలో జరిగిన సంఘటనలు అనుభూతులను వివరిస్తూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. ఆ రోజులలో విద్యార్థులు చాలా క్రమశిక్షణగా ఉండేవారని, వారికి చదువు చెప్పడంలో మంచి అనుభూతి పొందేవారమని అన్నారు. తాము చదువు చెప్పిన విద్యార్థులు ఎదిగి ఉన్నత స్థానాల్లో స్థిరపడితే మొట్టమొదటిగా తామే సంతోషపడతామని, ఈ విధంగా కొంపల్లి పాఠశాల



విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవడం ఆనందంగా ఉందన్నారు. సరైన సదుపాయాలు లేని రోజులలో కూడా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు కష్టపడి చదివారన్నారు. కానీ ఇప్పటి విద్యార్థులు చాలా సెన్సిటివ్ గా తయారయ్యారన్నారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఉపాధ్యాయులు విద్యార్థుల మధ్య గత ఆత్మీయతను పంచుకునే ఒక గొప్ప వేడుకన్నారు. ఈ సందర్భంగా పాఠశాలకు రూ. 50 వేల విలువైన అవసరమైన వస్తువులను అందిస్తామని పూర్వ విద్యార్థులు ప్రకటించారు...

# శ్రీ శ్రీ ఆందోల్ మైసమ్మ జలసాధన సమితి కరపత్రాల ఆవిష్కరణ

చౌటుప్పల్,ఫిబ్రవరి 2(నిజం చెపుతాం):చౌటుప్పల్ మండలం దండుమల్కాపురం గ్రామంలో కొలువైన శ్రీ శ్రీ అంధోల్ మైసమ్మ దేవస్థానం వద్ద శ్రీ శ్రీ ఆందోల్ మైసమ్మ జలసాధన సమితి మెట్టు సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన పూజలు నిర్వహించి, కరపత్రాలు విడుదల చేశారు.ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ..వర్షాలు లేకా తీవ్ర ఎద్దడిలో ఉన్న గ్రామాలకు సాగు నీరు సాధించడమే లక్ష్యంగా గ్రామ గ్రామాన తిరుగుతూ కరపత్రాలు పంచుతూ రైతులను,రైతు కూలీలను వ్యవసాయం పైన ఆధారపడిన వారందరినీ కరపత్రాల ద్వారా చైతన్య పరచడం జరుగుతుందన్నారు.ఈ గ్రామాలకు వెళ్లి రైతులను చైతన్య పరచడానికి ఒక తాత్కాలిక(హడక్ కమిటీ)ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ జలసాధన సమితి కన్వీనర్ కట్ట భగవంత రెడ్డి,బూడిద జగన్ మోహన్ రెడ్డి,గోపి సుధాకర్,ముత్యాల భూపాల్ రెడ్డి,కంచరకుంట్ల వెంకట్ రెడ్డి,వెల్మ కృష్ణ రెడ్డి, రుద్రాల యాదగిరి,పన్నాల ప్రతాపరెడ్డి,కళ్లెం శ్రీనివాస్ రెడ్డి,కొంతం అనంత రెడ్డి,సామిడి బాల్ రెడ్డిపకీరు రాం రెడ్డి,కొలను శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నూతన చట్టాల ద్వారా వేగంగా కేసుల దర్యాప్తు

**- బాధితులకు సత్వర న్యాయం**

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్**

నూతన నేరన్యాయ బిఎన్ఎస్, బి ఎన్ ఎస్ ఎస్, చట్టాలపై పోలీసు అధికారులకు, సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలి.తెలంగాణ రాష్ట్ర పోలీసు లీగల్ అడ్వజర్ ఈపూరి రాములు చే పోలీస్ అధికారులు,సిబ్బందికి శిక్షణ.దేశ వ్యాప్తంగా అమలులోకీ వచ్చిన నూతన చట్టాల అమలులో వనపర్తి జిల్లా పోలీసుశాఖ సమర్ధవంతంగా నూతన చట్టాలను అమలు పరచడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ అన్నారు.భారత ప్రభుత్వం తీసుక వచ్చిన నూతన నేరన్యాయ చట్టాలు-2023 ద్వారా దర్యాప్తు వేగవంతంగా చేయడం తో పాటు బాధితులకు సత్వర న్యాయం జరుగుతుంది కావున నూతన చట్టాల ప్రకారం కేసుల దర్యాప్తు మరియు విచారణలో పాటించవలసిన నూతన విధానాల మీద క్రింది స్థాయి సిబ్బంది నుండి ఉన్నత స్థాయి అధికారుల వరకు అందరు సంపూర్ణ పరిజ్ఞానం మరియు అవగహన కలిగి ఉండాలనీ జిల్లా ఎస్పీ పోలీసు అధికారులకు, సిబ్బందికి సూచించారు.కొత్త చట్టాలపై పోలీసు అధికారులకు, పోస్టేషన్ ల రైటర్లకు, సి సి టి ఎన్ ఎస్ రైటర్లకు, కోర్టు డ్యూటీ అధికారులకు రిసెప్షన్ కానిస్టేబుళ్లకు న్యాయ నిపుణులు తెలంగాణ పోలీసు లీగల్ అడ్వైసర్ రిటైర్డ్ పీపీ ఈపూరి రాములు తో నేడు జిల్లా పోలీసు కార్యాలయ సమావేశ భవనంలో నూతన చట్టాల మీద అవగాహన కల్పించారు.ఈ సందర్బంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. నూతన నేరన్యాయ చట్టాలు-2023 ద్వారా కేసుల దర్యాప్తు విధానాలు, విచారణ పద్ధతులలో మార్పు వచ్చాయని, ప్రజలకి మరింత



సమర్థవంతంగా సత్వర సేవలు అందించే అవకాశం నూతన చట్టాలలో కల్పించబడిందని అన్నారు.జిల్లాలోని అధికారులు మరియు సిబ్బంది నూతన నేరన్యాయ చట్టాలలోని అంశాల మీద సంపూర్ణ అవగాహన పరిజ్ఞానం కలిగి ఉండేందుకు ఇప్పటికే శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందనీ అయినప్పటికీ న్యాయ నిపుణుల చేత అవసరమైనప్పుడు ఒరియెంటేషన్ తరగతులు నిర్వహించడం జరుగుతుందని ఎస్పీ అన్నారునూతన సెక్షన్ల ప్రకారం మాత్రమే వివిధ రకాల కేసులను నమోదు చేయాలని ఆదేశించారు. నూతన సెక్షన్లను ప్రతి ఒక్కరూ కూలంకషంగా నేర్చుకోవాలని ఆదేశించారు. ఇప్పటి వరకూ అమలులో ఉన్న విధానాలను పూర్తిగా నూతన చట్టాలుగా మార్చడం లేదని, ప్రస్తుత సమాజాన్ని మరియు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కేసుల నమోదు తీరు, శిక్షల విధింపు, విచారణ పద్ధతులను వేగవంతం చేయడానికి అవసరమైన మేరకు పలు అంశాలను ఈ నూతన నేరన్యాయ



చట్టాలలో మార్చడం జరిగిందని, ఆయా పోలీస్టేషన్ ల ఎస్సై లు, రైటర్స్ నూతన చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసే క్రమం లో జాగ్రత్తగా ఉంటూ ఒకటికి రెండు సార్లు విశ్లేశించుకుంటూ ముందుకు వెళ్లాలని ఎస్పీ ఆదేశించారు. అనంతరం తెలంగాణ పోలీస్ లీగల్ అడ్వైసర్ ఈపూరి రాములు కొత్త చట్టాలలో వచ్చిన మార్పులను అధికారులకు,సిబ్బందికి వివరించడం తో పాటు వారికి ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం పోలీసు లీగల్ అడ్వైజర్ ఈపూరి రాములు ని జిల్లా ఎస్పీ శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, బిసిఆర్బి డిఎస్పి, ఉమామహేశ్వరరావు, వనపర్తి సీఐ, కృష్ణ, కొత్తకోట సిఐ, రాంబాబు ఆత్మకూరు సిఐ, శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్, జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్సై లు, స్టేషన్ రైటర్ లు , రైటర్స్ లు, కోర్టు డ్యూటీ అధికారులు, రిసెప్షన్ సిబ్బంది మరియు పోలీస్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమలు

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 02 (నిజం చెపుతాం)ముందస్తు అనుమతి లేకుండా ర్యాలీలు, సమావేశాలు, బహిరంగసభలు నిషేధం.శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా వనపర్తి జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు "30 పోలీస్ ఆక్ట్" అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. 30 పోలీస్ ఆక్ట్ ఈ నెల, ఫిబ్రవరి 01 నుండి 28 వరకు అమల్లో ఉన్నందున జిల్లాలో పోలీసు అధికారుల అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీలు,సమావేశాలు,ఊరేగింపులు, ధర్నాలు,ఫంక్షన్ హాల్లో కార్యక్రమాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమిగూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు



చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండ పై కార్యక్రమాలు నిర్వహించిన నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు, జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. సోషల్ మీడియా నందు అనవసరమైన విషయాలను, రాజకీయ నాయకుల, కుల మతాల మధ్య చిచ్చు పెట్టే అంశాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే 30 పోలీస్ ఆక్ట్ ప్రకారం శిక్ష అర్హులవుతారని తెలిపారు. నిషేధంలో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా అందరూ పాటించాలని ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాలన్న ముందస్తు దరఖాస్తు చేసుకునే అనుమతులు తీసుకోవాలని ఎస్పీ కోరారు.

# నేను బతికున్నంత కాలం అనాధ పిల్లలకు అండగా ఉంటా".





**- మానుకోట పట్టణంలోని "దైవ కృప" అనాధ పిల్లలకు ప్రతి సంవత్సరం 50 క్వింటాళ్ల బియ్యం అందిస్తా.**

**- తల్లి ,తండ్రి లేని పిల్లలకు అన్ని నేనై ఆదుకుంటా.**

**- జీవితాంతం తోడుంటా. డాక్టర్, వివేక్. కిసాన్ పరివార్ సీఈఓ.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 03,( నిజం న్యూస్) అనాధ పిల్లలకు అన్నం తినిపించి వారితో పాటు కలిసి భోజనం చేస్తూ వారికి ప్రేమను పంచిన డాక్టర్ వివేక్, కిసాన్ పరివార్ సీఈవో. తల్లి తండ్రి లేని పిల్లలకు అన్ని నేనై ఆదుకుంటా - జీవితాంతం వారికి తోడు వుంటా.అనాథ పిల్లల ఆపద్బాంధవుడు డాక్టర్ వివేక్, మానుకోట పట్టణంలోని దైవ కృపా అనాథ పిల్లలకు 50 క్వింటల బియ్యం ప్రతి సంవత్సరం అందిస్తాను అన్న డాక్టర్ వివేక్, నేను బతికున్నంత కాలం అనాథ పిల్లలకు అండగా ఉంటా.ఏ దైవం పంపాడో తెలియదు కానీ - నేటి తరానికి వివేక్ దేవుడు. ఇటీవల కాలంలో మహబూబాబాద్ నియోజకవర్గ%శీ%, డోర్నకల్ నియోజకవర్గ%శీ%లో ఏ వర్గానికైనా ఆపదలో ఉన్నారని తెలిస్తే వారి ముందు ప్రత్యక్షమై వారి బాధలను తీర్చడమే కాక, ఇక ముందు మీకు నేనున్నాను అనే ధైర్యాన్ని ఇస్తున్న డాక్టర్ వివేక్. ఎందరో అభాగ్యులకు, ప్రమాదాలకు లోనైన వారికి, బీద విద్యార్థులకు, జర్నలిస్ట్ లకు ఇలా ఒక్కరనేదేముంది తన దృష్టికి వచ్చిన ప్రతి ఒక్కరికి నేనున్నాను అంటూ తన అక్కున చేర్చుకుని వారి అవసరాలు తీరుస్తూ వారికి బ్రతుకుతెరువు మీద ఆశలు కల్పిస్తూ ఉన్న కిసాన్ పరివార్ సీఈఓ డాక్టర్ వివేక్. కిసాన్ పరివార్ అధినేత భూపాల్ నాయక్, సీఈవో డాక్టర్ వివేక్, ఈ రెండు నియోజకవర్గా లలో నీ రైతుల కొరకు, రైతు ప్రయోజనాల కొరకు ఎన్నో కార్యక్రమాలుచేపడుతున్నారు.

# గట్టు మల్లయ్య జాతరకి కరెంటు స్తంభాలు వేయించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి



రేవల్లి మండల రిపోర్టర్ 02 (నిజం చెపుతాం) గట్టు మల్లయ్య జాతర శ్రీ భ్రమరాంబ మల్లికార్జున మహోత్సవాలకి శానాయిపల్లి గ్రామ ప్రజలు గట్టు మల్లయ్య జాతరకి కరెంటు ఇబ్బందులు ఉండడంతో ప్రజలు శానాయిపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు విషయం చెప్పగా వెంటనే రేవల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వాడల పర్వతాలుకు తెలియజేశారు. ఉమ్మడి మండలాల ఇన్చార్జ్ సత్య శిలా రెడ్డికి చెప్పగా ఆయన వెంటనే వనపర్తి శాసనసభ్యులు తూది మేఘా రెడ్డికి విషయం చెప్పడంతో తుడి మెగా రెడ్డి వెంటనే స్పందించి గట్టు మల్లయ్య జాతరకి వచ్చేస్తున్న భక్తులకి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండాలనే ఉద్దేశంతో 6 కరెంటు స్తంభాలు అర్జెంటుగా ఇవ్వాలని రేవల్లి మండల ఏఈ శ్రీశైలంకి చెప్పడంతో ఒకే రోజులో కరెంటు స్తంభాలు పాతడం జరిగింది. మరియు శానయిపల్లి, గౌరీదేవిపల్లి , బండరాయిపాకుల, నాగపూర్, రేవల్లి 5 గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డికి కృతజ్ఞతలు చేశారు. 5 గ్రామాల ప్రజలు గట్టు మల్లయ్య జాతరకి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిని మహాశివరాత్రి గట్టు మల్లయ్య జాతరకి హాజరు కావలసిందిగా ఆయా గ్రామాల ప్రజలు కోరారు.

# యాదాద్రి భువనగిరి జిల్లాస్థాయి క్విజ్ పోటీలు

**- శ్రీ పాలకూర శివయ్య గౌడ్ స్మారక ఫౌండేషన్ చౌటుప్పల్**

**- శ్రీ బడుగు రామస్వామి కమలమ్మ ఫౌండేషన్ చౌటుప్పల్**

చౌటుప్పల్,ఫిబ్రవరి 2(నిజం చెపుతాం):జిల్లా యాదాద్రి భువనగిరిజిల్లా స్థాయిలో8,9వ తరగతి మరియు 10వ తరగతి విద్యార్థులకు శ్రీ పాలకూర శివయ్య గౌడ్ స్మారక ఫౌండేషన్ మరియు శ్రీ బడుగు రామస్వామి కమలమ్మ ఫౌండేషన్ చౌటుప్పల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి కాంపిటీషన్స్ నిర్వహించి,నగదు పారితోషికముతో పాటు జ్ఞాపికలు అందజేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా వారుప్రతి పాఠశాల నుంచి రెండు టీములు మాత్రమే పాల్గొనాలి. ప్రతి టీం లో ముగ్గురు విద్యార్థులు ఉండాలి.4వ తరగతి నుండి 10వ తరగతి వరకు గల పాఠ్యాంశముల నుండి మరియు జనరల్ నాలెడ్జ్ ప్రశ్నలు క్విజ్ కాంపిటీషన్లో అడగబడును.మొదటి బహుమతి 21000 మరియు షీల్డ్రెండవ బహుమతి 15000మరియు షీల్డ్ మూడవ బహుమతి 12000 మరియు షీల్డ్లుల్గొన్న ప్రతి టీంకు కన్సోలేషన్ బహుమతులు మరియు వ్యక్తిత్వ వికాస గ్రంధాలు అందజేస్తామని తెలిపారు.తేదీ 25 ఫిబ్రవరి 2025 వరకు వాట్సాప్ ద్వారా పేర్లు నమోదు చేయించుకోవాలన్నారు. క్విజ్ కాంపిటీషన్ నిర్వహణ తేదీనిఐదు రోజుల ముందుగా ప్రకటించబడునన్నారు.నిర్వహణ స్థలం చౌటుప్పల్.వివరాలకుపాల కుర్ల శివయ్య గౌడ్ స్మారక ఫౌండేషన్మరియుశ్రీ బడుగు రామస్వామి కమలమ్మ ఫౌండేషన్ చౌటుప్పల్.సెల్ ఫోన్ 9848711424,9848175503 నెంబర్లకు సంప్రదించినచో వివరాలు తెలుపుతామని తెలియజేశారు.

# బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా ఉట్కూరి అశోక్ గౌడ్



రాజాపేట,ఫిబ్రవరి 2 (నిజంచెపుతాం) భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా నూతన అధ్యక్షుడుగా ఊట్కూరి అశోక్ గౌడ్ నియమిస్తూ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. రాజాపేట మండల కేంద్రానికి చెందిన అశోక్ గౌడ్ సాధారణ కార్యకర్తగా బీజేపీలో చేరి పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉండి అంచలంచలుగా ఎదిగి ఒక జాతీయ పార్టీకి జిల్లా అధ్యక్షునిగా నియమించారు. రాజపేట మండల నుంచి ఇంతవరకు ప్రాంతీయ,జాతీయ పార్టీలకు చెందిన ఏ ఒక్క నాయకుడికి జిల్లా అధ్యక్షుడి అవకాశం రాలేదు, మండలానికి చెందిన అశోక్ గౌడ్ కి రావడంతో బీజేపీతో పాటు వివిధ పార్టీల నాయకులు హర్షం వ్యక్తం చేసి, శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



రాజపేట,ఫిబ్రవరి 2 (నిజంచెపుతాం) రాజాపేట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పారుపల్లి లో 2006 - 2007 సంవత్సర పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాని ఆదివారం పాఠశాల ఆవరణలో జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఉపాధ్యాయులను శాలువాలు, మెమొంటో లతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు ధర్మ గోవర్ధన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించినప్పుడు మంచి స్థాయిలో స్థిరపడ్డప్పు డే ఉపాధ్యాయులకు గురుదక్షిణం ఇచ్చినట్లు తెలిపారు. విద్యార్థులు పాఠశాలలో బాల్య స్మృతులను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు శిరీష, హరి శంకర్, ప్రకాష్, విద్యారాణి, గౌసుద్దిన్, కమలాకర్ ,శ్రీనివాస్ రామచందర్ ,రామ్ రెడ్డి, సుదర్శన్, మహి పాల్, సిద్ధులు, చంద్రమౌళి, సహనా బేగం, విద్యార్థులు మోతుపల్లి నవీన్ కుమార్, మోటి రాజు, కాలే మహేష్, సిద్ది రాజు, చరణ్, భూపతి బాలరాజు, మంగ, బాలమణి, జ్యోతి, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

# కిరాణా షాపులోకి దూసుకెళ్లిన గుర్తుతెలియని వాహనం




సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి2,(నిజం చెపుతాం):సంస్థాన్ నారాయణపురం గ్రామంలో శివారు ప్రాంతంలో జనగాం రోడ్డుకు గుర్తుతెలియని వాహనం అతివేగంగా కిరణం షాపులోకి దూసుకు వచ్చి షాపును ధ్వంసం చేయడం జరిగింది.ఈ ఘటనలో పలువురు వ్యక్తులకు తీవ్ర గాయాలు అయ్యాయి.ఈ వాహనం బీభత్సానికి స్థానిక ప్రజలు భయాందోళనలకు గురయ్యారు.

## గొంగడి త్రిష కు శుభాకాంక్షలు తెలిపిన భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్



భద్రాచలం ఫిబ్రవరి 2 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:జరిగిన మహిళ అండర్ 19 ప్రపంచ కప్ ఫైనల్లో గొప్ప విజయంతో మన దేశానికి ప్రపంచకప్ ని అందించిన భారతఅండర్ 19 మహిళా జట్టుకి శుభాకాంక్షలు తెలియజేసిన భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుసరెళ్ళ నరేష్,అంతేకాకుండా టోర్నీ మొత్తంలో అద్భుతమైన క్రీడా ప్రతిభతో 309 పరుగులు చేసి టోర్నీ ఆఫ ద మ్యాచ్, ఫైనల్ మ్యాచ్లో 44 పరుగులతో అజేయంగా నిలిచి టీం వరల్డ్ కప్ సాధించడంలో కీలక భూమిక పోషించిన భద్రాచలం ముద్దుబిడ్డ గొంగడి త్రిష (చెర్రీ) కీ ప్రత్యేకంగా శు భాకాంక్షలు తెలియజేశారు.

## అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించుకుందాం




భద్రాచలం ఫిబ్రవరి 2 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:ఈనెల 27 న జరగబోవు శాసనమండలి ఎన్నికలలో టి పి టి ఎఫ్ బలపరుస్తున్న టి ఎస్ యు టి ఎఫ్ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డిని ఉపాధ్యాయ శాసనమండలి సభ్యులుగా మరొక మారు గెలిపించుకుందామని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టి పి టి ఎఫ్) పూర్వ రాష్ట్ర కార్యదర్శి, ఉపాధ్యాయ దర్శిని సంపాదక వర్గ సభ్యులు మునిగడప రామాచారి, తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) జిల్లా అధ్యక్షులు బెండ బోయిన మురళీకృష్ణ ఉపాధ్యాయులను కోరారు. స్థానిక టీఎస్ యుటిఎఫ్ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ.విద్యా రంగ, ఉపాధ్యాయుల,అధ్యాపకుల సమస్యల పట్ల,వాటి పరిష్కారం పట్ల స్పష్టమైన అవగాహన,సుదీర్ఘ పోరాట చరిత్ర కలిగిన ఫెడరేషన్ సంఘాల అభ్యర్థిని ఆదరించి ఉపాధ్యాయులు తమ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటును అలుగుబెల్లి నర్సిరెడ్డికి వేసి మెజారిటీతో గెలిపించాలని కోరారు. అలుగుబెల్లి నర్సిరెడ్డి 2019 నుండి శాసనమండలిలో ఉపాధ్యాయ,అధ్యాపకుల గొంతుకగా నిరంతరం పనిచేశారని, శాసన మండలి జరిగిన అన్ని రోజులు సభకు హాజరు కావడంతో పాటు వాయిదా తీర్మానాలు, ప్రశ్నోత్తరాలు, పిటిషన్లు, ప్రత్యేక ప్రస్తావనల ద్వారా అనేక సమస్యలను ప్రభుత్వానికి నివేదించి పరిష్కారం కోసం పట్టుదలతో కృషి చేశారని, శాస్త్రీయ దృక్పథం, నిజాయితీ, నిబద్ధత, అవగాహన కలిగి విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం శ్రమించారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోడే విజయ్ కుమార్, ఏ.వెంకటేశ్వర్లు, ఎం.సత్యనారాయణ, ఎస్.ఎన్.వి.ఆర్.రాజా శ్రీనివాస్, కే.శ్రీనివాస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఫిబ్రవరి 7న జరగబోయే ప్రదర్శనాన్ని జయప్రదం చెయ్యండి



**- ఉడుగుల మధు, నల్లగట్టు శ్రీను**

తిరుమలాయపాలెం ఫిబ్రవరి 2 నిజం చెబుతాం న్యూస్,,కాకరవాయి గ్రామం తిరుమలాయ పాలెం మండలం ఖమ్మం జిల్లాలో ఎస్సీ వర్గీకరణ అమలు కై హైదరాబాదు నడిబొడ్డున జరిగే వేల గొంతులు లక్ష డప్పుల మాదిగల సాంస్కృతిక ప్రదర్శనను జయప్రదం చేయాలని కోరుతూ ఈరోజు వాటికి సంబంధించిన గోడ పత్రికలనుతిరుమలాయ పాలెం %వీ=ూా% మండల కన్వీనర్ ఊడ్గుల మధు ఆధ్వర్యంల కాకరవాయి గ్రామంలో అంబేద్కర్ సెంటర్ నందు వాల్ పోస్టర్స్ విడుదల చేయడం జరిగింది. అనంతరం జరిగిన సబలో నల్లగట్టు శ్రీను అలియాస్ (అంజి), నల్లగట్టు చంద్ర కిరణ్, శ్రీను, మదు, దుర్గయ్య, సైదులు, కిరణ్ , చంటి , ఉపేందర్ , కర్ణకర్ , దయాకర్ , సైదులు, సతీష్ , ధర్మపుర నాగరాజు లు పాల్గొన్నారు ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి ఊడుగుల మదు యమాట్లాడుతూ తిరుమలాయ పాలెం మండలం పరిదిలో ఉన్నటువంటి ప్రతి ఊరి నుండి ఇంటికి ఒకరు ఊరికి రెండు వాహనాల చొప్పున బయలుదేరి ఫిబ్రవరి 7 న జరగబోవు ప్రదర్శనను జయప్రదం చేసి వర్గీకరణ అమలు చేసుకోవడానికి సిద్ధం కావాలని పిలుపునివ్వడం జరిగినది.

# పేదరికాన్ని కాదు పేదల్ని నిర్మూలించే బడ్జెట్ కావాలి

**- కేటాయింపులకు ఖర్చుల మధ్య వ్యత్యాసం.**

**- దేశవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం అమలు చేయాలి.**

**కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కెవిపిఎస్) జిల్లా ప్రధానకార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి03,( నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా కేంద్రం హనుమంతరావు నగర్ స్తూపం వద్ద చీపిరి యాకయ్య అధ్యక్షతన ఆదివారం జరిగిన నిరసన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి పాల్గొని ప్రసంగించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025 2026 బడ్జెట్లో దళితులకు తీవ్ర అన్యాయం జరిగిందని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి ఆందోళన వ్యక్తం చేశారు అంకెల్లో తప్ప ఆచరణలో దళితుల అభివృద్ధికి చేసింది శూన్యమేనని విమర్శించారు. బడ్జెట్లో దళితులకు జరిగిన అన్యాయంపై ఆదివారం నాడు కెవిపిఎస్ కార్యకర్తలతో కలిసి నిరసన చేపట్టారు. దేశంలో 20 కోట్ల జనాభా కలిగిన దళితులకు జనాభా దామాషా ప్రకారం బడ్జెట్ కేటాయింపులు జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం గత పది హేడ్లుగా అంకెలను పెంచుతుంది .తప్పితే.. వాటి ఖర్చులో అన్యాయం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు 20% జనాభా కలిగిన దళితులకు 16% మాత్రమే బడ్జెట్లో కేటాయింపులు జరిగాయని తెలిపారు. స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్ కింద 1.68.478 కోట్లు సంక్షేమ బడ్జెట్లో కోట్లు కేటాయించగా అంబరిల్లా బడ్జెట్లో రూ 9.400 కోట్లు కేటాయించారని పేర్కొన్నారు. మొత్తం బడ్జెట్లో సుమారు ఎనిమిది వేల కోట్లు రివైజ్ చేశారని తెలిపారు. దీనివల్ల దళితులకు అన్యాయం జరిగిందన్నారు. 2024- 25 బడ్జెట్లో 1, 65.597.70 కోట్లు కేటాయించి ప్రస్తుతం 2025 -26 బడ్జెట్లో కేవలం 3000 కోట్లు మాత్రమే పెంచారని పేర్కొన్నారు. అది కూడా జనాభా తమాషా ప్రకారం కేటాయించలేదని అన్నారు .దళితుల బడ్జెట్ ను అంబరిల్ల స్కీం ప్రకారం 102 శాఖల ద్వారా ఖర్చు చేస్తున్నారని మొత్తం బడ్జెట్లు ప్రతి రాష్ట్రానికి ఒక నోడల్ అధికారిని కేటాయించి బడ్జెట్ ఎంత ఒకచోట ఫుల్ చేసి కేవలం దళితులకు సంక్షేమం కోసమే వారి ప్రత్యక్ష ప్రయోజనాల కోసమే ఖర్చు చేయాలన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం గత 10 ఏళ్లుగా దళితుల బడ్జెట్ను దళిత ఏతరులకు ఖర్చుపెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లు భవనాలు పార్కులు వీటన్నిటిని అభివృద్ధి కోసం దళితుల బడ్జెట్లో ఖర్చు పెట్టారని విమర్శించారు. దళితుల విద్యా వైద్యం ఉపాధి మంచినీటి రహదారుల విద్యుత్ దీపాల సౌకర్యం కోసం దళితుల బడ్జెట్లో ఖర్చు కేటాయించాలన్నారు. లేనియెడల జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతావని రామ్మూర్తి కేంద్ర ప్రభుత్వాన్ని వెచ్చరించారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు చీపిరి యాకయ్య, దైద, సురేందర్ నాథ్, నూనె శ్రీనివాస్, పిట్టల ఉపేందర్, చిన్ని ఉపేందర్, బేతమల్ల వెంకటాద్రి, వీరభద్రం, ఉస్మాన్, అక్కిరపల్లి రమేష్, మాదాసు శ్రీను, జగన్నాథం, శంకర్, దేవయ్య ఎలుక తదితరులు పాల్గొన్నారు.

# కురవి జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల స్థలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను నిర్మించాలి

**- కురవి ఆశ్రమ పాఠశాలకు కొంత స్థలాన్ని కేటాయించాలి.**

**- ఆశ్రమ పాఠశాల ప్రహరీ గోడను పూర్తి గా కూల్చేసి కొంత స్థలాన్ని కేటాయించి పారి గోడను నిర్మించాలి.**

**- పురాతన పాఠశాల విలువైన ఫర్నిచర్ ని వేలంపాట వెయ్యాలి.**

**- కమర్షియల్ వ్యాపారానికి వినియోగించకూడదు.**

**- పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్.**







మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి02, (నిజం న్యూస్):మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలో గత 70 సంవత్సరాల క్రితం నిర్మించిన పాఠశాల భవనం శిథిలా వ్యవస్థకు చేరిన దశాకంలో అధికారులు కుల్చారని ఆ స్థలాన్ని విద్యారంగానికి ఉపయోగించి అందులో జూనియర్ కాలేజీ నిర్మించాలని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని పాఠశాల కూల్చిన స్థలానికి పిడిఎస్యు ఆధ్వర్యంలో పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మాట్లాడుతూ, పాఠశాల స్థలంలోనే విద్యారంగానికి సంబంధించిన జూనియర్ కాలేజీ నిర్మించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కమర్షియల్ రంగానికి ఉపయోగిస్తే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన తెల్చి చెప్పారు. కురవి మండల కేంద్రంలో ఎప్పటినుంచో జూనియర్ కాలేజ్ నిర్మించాలని పిడిఎస్యు డిమాండ్ చేస్తుందని అన్నారు. విద్యావంతుడు ఆయన స్థానిక శాసన సభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ కురవి మండలంలో జూనియర్ కాలేజ్ నిర్మించేందుకు ప్రభుత్వం నుంచి నిధులు తీసుకురావాలని ఆయన కోరారు. మండల కేంద్రంలో జూనియర్ కాలేజీ లేకపోవడంతో ఈ ప్రాంతంలో ఉన్న అత్యధిక జనాభా కలిగిన గిరిజన యువకులు యువకులు, వెనుకబడిన కులాలకి చెందిన విద్యార్థులు ఎస్సీ బిసి విద్యార్థులు పదవ తరగతి అయిపోగానే ఇంటర్మీడియట్ చదివేందుకు మహబూబాబాద్, ఖమ్మం, వరంగల్, లాంటి పట్టణ ప్రదేశాలకు వెళ్లవలసి వస్తుందని ఆయన అన్నారు. గత పది సంవత్సరాల నుంచి టిఆర్ఎస్ ప్రభుత్వం జూనియర్ కాలేజ్ ని విస్మరించిందని అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లోనైనా విద్యా వ్యవస్థకు కురవి మండల కేంద్రంలో జూనియర్ కాలేజ్ నిర్మించడానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. కొరవి మండల కేంద్రంలో గిరిజన ఆశ్రమ పాఠశాల ఇరుకుగా ఉండి విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ పాఠశాలను కూల్చేసిన అదే స్థలంలో గిరిజన ఆశ్రమ పాఠశాలకు కొంత స్థలాన్ని కేటాయించి పహరి గోడను నిర్మించాలని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ డిమాండ్ చేశారు. సుమారు 1981లో పురోహి మండల కేంద్రంలో నిర్మించిన ప్రభుత్వ జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలకు అప్పటి అధికారులు విలువైన ఫర్నిచర్ తలుపులు కిటికీలు బల్లాలు దూలాలను మొత్తం ప్రభుత్వ నిబంధనల మేరకు ప్రకటించి వేలం పాట నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే వచ్చిన నిధులను విద్యార్థుల క్రీడా నిర్వహణకు ఇట్లు ఏర్పాటు చేయాలని కోరారు. నిబంధనలు పాటించకుండా ఫర్నిచర్ ని దుర్వినియోగం పరచాలని చూస్తే సహించేది లేనని అన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా నాయకులు హనుమంతు, ప్రవీణ్, హేమంత్, రాజేష్, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్లీ క్రికెట్ కప్ 2025 భద్రాద్రి స్టేడియంలో సింగరేణి ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు

**- ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ విజేత పోలీసు టీం.**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: ఫిబ్రవరి 2 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ఈ టోర్నమెంట్లో ప్రెస్ క్లబ్ టీం, పోలీస్ టీం, సింగరేణి ఆఫీసర్స్ టీం అక్రియు రెవెన్యూ అధికారుల టీమ్ పాల్గొనడం జరిగింది. ఈ టోర్నమెంట్ లో భాగంగా మొదటగా సింగరేణి ఆఫీసర్స్ టీం ప్రెస్ క్లబ్ టీమ్ తో జరిగిన మొదటి మ్యాచ్లో ఐదు వికెట్ల తేడాతో విజయం సొంతం చేసుకుంది. ప్రెస్ క్లబ్ టీం మొదటిగా బ్యాటింగ్ చేస్తూ 51 పరుగులకు ఆల్ అవుట్ అయ్యారు. మణుగూరు ఆఫీసర్స్ టీం లోని మనోహర్, అండర్ మేనేజర్ అత్యంత ప్రతిభ కనబరుస్తూ 3 ఓవర్లు బౌలింగ్ చేసి ఐదు వికెట్లు సాధించాడు.తరువాత బ్యాటింగ్ ప్రారంభించిన ఆఫీసర్స్ టీం 7 ఓవర్లలోనే ఆరు వికెట్లు కోల్పోయి విజయం సాధించారు. ఈ టీంలో మనోజ్ కుమార్, అండర్ మేనేజర్ అత్యధికంగా రెండు ఫోర్ల సాయంతో 20 పరుగులు చేసి మణుగూరు ఆఫీసర్స్ టిం విజయంలో కీలకపాత్ర వహించిన బౌలర్మనోహర్ కు "మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్" అవార్డు ప్రకటించడం జరిగింది.ఈ విజయంతో మణుగూరు ఆఫీసర్ టీం ఫైనల్ కు అర్హత సాధించింది. రెండవ మ్యాచ్ రెవెన్యూ టీం మరియు పోలీస్ టీం మధ్య జరిగిన మ్యాచ్లో, పోలీస్ టీం 8 పరుగుల తేడాతో విజయం సాధించి ఫైనల్లో అడుగు పెట్టింది ముందుగా బ్యాటింగ్ చేసిన పోలీస్ టీమ్ లోని గోవిందు ఒక సిక్సర్ మూడు ఫోర్ లతో 22 పరుగులు సాధించాడు మరియు సత్యనారాయణ ఒక సిక్సర్ ఒక ఫోర్ సాయంతో 19 పరుగులు సాధించాడు. పోలీస్ టీం నిర్ణయిత 12 ఓవర్లో ఏడు వికెట్లు కోల్పోయి 92 పరుగులు సాధించారు. రెవెన్యూ టీం లోని మస్తాన్5 8 పరుగులు ఇచ్చి విలువైన మూడు వికెట్లు పడగొట్టాడు.83 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన రెవెన్యూ టీం లోని శ్రీకాంత్ అత్థికంగా4 పోర్ల సహయంతో 34 పరుగులు చేశాడు. చివరివరకు నువ్వా నేనా అంటూ సాగిన మ్యాచ్లో చివరకు పోలీస్ టీం 8 పారుగులతో విజయం సాధించింది. ఈ టీంలోనీ గోపాల్ 14 పరుగులు ఇచ్చి రెండు కీలక వికెట్లు పడగొట్టడం అయింది.పోలీస్ టీం విజయం లోని బ్యాటర్ ఈ గోవింద్ "మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్" అవార్డుకు ఎంపికయ్యారు ఫైనల్ మ్యాచ్ మణుగూరు ఆఫీసర్స్ టీం మరియు పోలీస్ టీం మధ్యన జరిగిన మ్యాచ్లో పోలీస్ గేమ్ పరుగుల తేడాతో విజయం సాధించిందిముందుగా బ్యాటింగ్ చేసిన పోలీసు టీం నిర్ణయిత 12 ఓవర్లో 5 వికెట్లకు 103 పరుగులు చేశారు పోలీస్ టీం లోని గోవిందు 2 సిక్సర్లు ఐదు ఫోర్లతో 52 పరుగులు103 పరుగుల చేదనలో మణుగూరు ఆఫీసర్స్ టీం 7 వికెట్ల నష్టానికి 86 పరుగులకు మాత్రమే చేసి పరాజయం పాలైంది ఈ టీంలో బిందు సాగర్ సీనియర్ అండర్ మేనేజర్ 5 ఫోర్ల సహాయంతో 39 పరుగులు చేసి జయంగా నిలవడం జరిగింది.ఈ ఫైనల్ మ్యాచ్లో గోవింద్ "మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్" గా ఎంపిక చేయబడ్డారు. గోవింద్ ఉత్తమ బ్యాట్స్మెన్ గా, మనోహర్ ఉత్తమ బౌలర్ గా, సర్వర్ నబి ఉత్తమ వికెట్ కీపర్ గా , లక్ష్మీపతి గౌడ్ జనరల్ మేనేజర్ మరియు రవీందర్ రెడ్డి, డి.ఎస్.పి, మణుగూరు చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రమేష్ డిజిఎం పర్సనల్, సింగ్ శ్రీనివాస్ , సీనియర్ పిఓ, పర్సనల్ డిపార్ట్మెంట్, మరియు వెంకట్ ప్రెస్ క్లబ్ మణుగూరు ప్రెసిడెంట్ అధికారులు ఉన్నతాధికారులు పాల్గొనడం జరిగింది.

# తిరుమలాయపాలెం మండలంలో మద్యం సిండికేట్ మాఫియా కు తిరుగులేదు

తిరుమలయపాలెం ఫిబ్రవరి 2 నిజం చెబుతాం న్యూస్,, మా బెల్ట్ షాపులు మా ఇష్టం అంటున్న తిరుమలాయపాలెం, కాకరవాయి, ముజాహిద్ పురం, రాజారం, మేడిద పల్లి మద్యం సిండికేట్ మాఫియా.కాకరవాయి లో ఎక్కడబడితే అక్కడ బెల్ట్ షాపులు, అధిక రేట్లకు అమ్మకాలు.బెల్ట్ షాపులకు అక్రమ మద్యం సరఫరా చేయడానికి రాజారం ముజాహిద్ పురం కాకరవాయి మెడిద పల్లి లో మద్యం సిండికేట్ పాయింట్లు..ఒక్కొక్క కోటరుకు సిండికేట్ లో 20 రూపాయలు వసూలు, ఇదే అదునుగా బెల్ట్ షాపులో ఒక్కొక్క కోటరుకు 40 రూపాయలు వసూల్.కాకరవాయి ముఖ్యంగా ఎక్కడబడితే అక్కడ విచ్చలవిడిగా బెల్ట్ షాపులు, మద్యం దుకాణాల్లో మందు దొరకదు, బెల్ట్ షాప్ లో మాత్రం అన్ని%వ%




దొరుకుతాయితిరుమలాయపాలెం కాకరవాయి గ్రామంలో అధిక రేట్లకు అక్రమ మద్యం సరఫరాతిరుమలాయపాలెం మండలం లో ప్రతి ఒక్క మద్యం దుకాణం నుంచి ప్రతిరోజు కాకరవాయి,ముజాహిద్ పురం, రఘునాధపాలెం, ఇస్లావత్ తండా, రాజారం, పైనంపల్లి,లో ప్రతి గ్రామంలో ఉన్న బెల్ట్ షాపులకు అక్రమ మద్యం సరఫరా.తిరుమలయపాలెం మండలంలో కొన్ని కొన్ని చోట్లలో ఏజెన్సీ ప్రాంతంలో అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకొని లూజుమద్యం కూడా సరఫరాఇంత జరుగుతున్నా కూడా సంబంధిత ఎక్సైజ్ అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారనేది అర్థం కాని ప్రశ్న ఇప్పటికైనా స్పందించి బెల్ట్ షాపులను పూర్తిగా నిర్మూలించాలని స్థానికులు కోరుకుంటున్నారు,

# భక్తరామదాసు ధ్యానమందిరంలో జయంతి



ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఘన స్వాగతం పలికిన ఉత్సవ నిర్వాహకులుపాలేరు ఫిబ్రవరి 2 నిజం చెప్పుతం న్యూస్,భక్త రామదాసు విగ్రహానికి పూలమాల వేసి. శ్రీ సీతారామ చంద్రస్వామి స్వామి వార్లకు ప్రత్యేక పూజలు చేసిన మంత్రి పొంగులేటిఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. భక్తరామదాసు రాముల వారి కోసం అనేక కష్టాలు పడి భద్రాచలంలో రామాలయం నిర్మించారు.అలాంటి భక్త రామదాసు మన ప్రాంతంలో పుట్టడం మన అదృష్టంప్రతి సంవత్సరం రామదాసు జన్మస్థలం నేలకొండపల్లిలో జయంతి ఉత్సవాలను నిర్వాహకులు అత్యంత ఘనంగా జరుపుతున్నారుఅతి త్వరలోనే ప్రభుత్వం తరుపున రూ. 2.65 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయించి ధ్యాన మందిరం అభివృద్ధికి కావాల్సిన అన్ని సదుపాయాలను ఏర్పాటు చేస్తానని హామీ ఇస్తున్నాను ప్రతీ ఒక్కరూ గుర్తు పెట్టుకునేలా రామదాసు మందిరాన్ని అభివృద్ధి చేస్తాం

# బ్రహ్మశ్రీ దేవులపల్లి శివరామయ్య శాస్త్రి చిత్రపటాన్ని నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి

పాలేరు ఫిబ్రవరి 2 నిజం చెబుతాం న్యూస్,,కూసుమంచి మండలం బ్రహ్మశ్రీ దేవులపల్లి శివరామయ్య శాస్త్రి కొద్దిరోజుల క్రితం మృతిచెందడం జరిగింది కావున పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి శాస్త్రి నివాసానికి చేరుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం వారి కుమారులైన దేవులపల్లి శేషగిరిరావు మరియు రమణ కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి కందాళ పరార్శించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల అధ్యక్షులు వేముల వీరయ్య,మాజీ డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, జిల్లా



నాయకులు మల్లేడి వెంకన్న, మాజీ సర్పంచ్ కిషన్ నాయక్, అగ్రేపల్లి ఉపేందర్, నాగయ్య సతీష్, కట్ల నాగేశ్వరావు, దమల కోటి,వడ్యా బాలకృష్ణ,వడ్యా సైదులు,ఉమేష్,పడిశాలగోపి,నూకల మల్లయ్య,దాసరి వెంకన్న ,నాయకులు స్థానిక నాయకులు3



# ప్రపంచ కప్ లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన గొంగడి త్రిష కు అభినందనలు

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణబీ ఫిబ్రవరి 2 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మలేషియాలో జరిగిన అండర్ 19 మహిళల ప్రపంచ కప్ ఫైనల్ లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం వాసి గొంగడి త్రిషకు జిల్లా ప్రజలందరి తరఫున జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అభినందనలు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పేరును ప్రపంచ వేదికలో నిలబెట్టి, ఈరోజు చివరి మ్యాచ్లో అద్భుతంగా రాణించి బౌలింగ్ మరియు బ్యాటింగ్ లో ఉత్తమ ప్రదర్శన ద్వారా ఇండియా టీం అండర్ 19 ప్రపంచ కప్ సాధించడానికి ముఖ్య కారణమై, ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్, ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ గా నిలిచినందుకు గుంగడి త్రిషకు జిల్లా ప్రజలందరి తరఫున ప్రత్యేక అభినందనలు తెలిపారు. జిల్లా ప్రజలందరి తరఫున త్వరలోనే ఆమెను ఘనంగా సత్కరించినున్నట్లు కలెక్టర్ తెలిపారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలకు ఇచ్చిన మాటను నిలుపుకోవాలి

**- లక్షల డప్పులు వేల గొంతుల మహాసభకు మాదిగలు అధిక సంఖ్యలో తరలిరావాలి**

**- సుప్రీంకోర్టు తీర్పు మేరకు ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలి**

**ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతాబాబు మాదిగ**

కోదాడ రూరల్ న్యూస్ ఫిబ్రవరి 02( నిజం చెపుతాం)వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతా బాబు మాదిగ అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరిగే లక్షల డప్పులు, వేలగొంతుల మహాసభకు సంబంధించిన కరపత్రాన్ని ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న నాయకత్వంలో వర్గీకరణ సాధించుకొనుటకై మందకృష్ణ మాదిగ తలపెట్టిన మహాసభకు తమ మద్దతు తెలిపామని ప్రతి ఒక్క మాదిగ బిడ్డ సంకనా డప్పు వేసుకొని హైదరాబాదులో జరగబోయే సభకు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం మేరకు తక్షణమే ప్రభుత్వాలు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఇన్చార్జి బాణాల అబ్రహం, పట్టణ అధ్యక్షులు ఏర్పుల చిన్ని మాదిగ, జిల్లా నాయకులు పిడమర్తి బాబురావు, కందుకూరి నాగేశ్వరరావు, బల్లె పంగు స్వామి, కుడుముల చిన్న వెంకయ్య, సంజీవ్ రావు, కొత్తపల్లి శ్రీను,



లింగారావు, కుడుముల కళ్యాణ్, పంది వెంకటేశ్వర్లు, శ్రీను, శ్రావణ్,సోమపంగు శ్రీను, కర్ల మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# జై సేవాలల్ రియల్ ఎస్టేట్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శంకర్..



ఎమ్మెల్యే శంకర్ షాద్ నగర్ నిజం చెపుతాం ఫిబ్రవరి 2 నియోజకవర్గంలోని యువత ఆర్థిక ప్రగతి సాధించాలని స్వయం ఉపాధి రంగంలో మెరుగైన ఫలితాలను సాధించాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆశించారు. షాద్ నగర్ పరిధిలోని గంట్లవెల్లి గ్రామ శివారులో ప్రముఖ రియల్టర్ "గంట్లవెల్లి సుమన్" ఏర్పాటు చేసిన రియల్ ఎస్టేట్ కార్యాలయాన్ని షాద్ నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ లాంఛనంగా ప్రారంభించారు. యువత ఎవరి మీద ఆధార పడకుండా సొంతగా జీవనోపాధి కల్పించుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్ కాంగ్రెస్ నేతలు రఘు మంగులల్ నాయక్ బాల్ రాజ్ గౌడ్ దంగు శ్రీనివాస్ యాదవ్ కొమ్ము కృష్ణ చల్ల శ్రీకాంత్ రెడ్డి రాయికల్ శ్రీనివాస్ వెంకట్ రాంరెడ్డి దేవగిరి నవీన్ తదితరులు పాల్గొన్నారు..

# విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కమిటీ ఏకగ్రీవ ఎంపిక



**- అధ్యక్షులుగా దేవులపల్లి జనార్ధన చారి.**

**- ప్రధాన కార్యదర్శి వజ్రాల లింగాచారి.**

**- కోశాధికారిగా మదూరి కృష్ణయ్య.**

నేరేడుచర్ల ఫిబ్రవరి, 2 ( నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్ల మండలం విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కమిటీ ఆదివారం రోజు ఏకగ్రీవంగా ఎంపిక కావడం జరిగింది నూతన అధ్యక్షులుగాదేవులపల్లి జనార్ధన చారి ఏకగ్రీవ ఎంపిక, ప్రధాన కార్యదర్శిగా వజ్రాల లింగాచారి , కోశాధికారిగా మదూరి కృష్ణమాచారి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఎలక్షన్ అధికారులు సురోజు సీతారాములు, ఆకారపు వెంకటేశ్వర్లు, తునికి పాటి జగన్నాధ చారి, కొత్తూరు వెంకటేశ్వర్లు, ఉరుమెళ్ళ రామ్మూర్తి, శంకరాచారిఆధ్వర్యంలో ఎలక్షన్ నిర్వహించడం జరిగింది, అధ్యక్షుడిగా దేవులపల్లి జనార్ధన చారి ఒక్కరే నామినేషన్ వేయడం ఎలక్షన్ ఆఫీసర్లు ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మట్టపల్లి నిత్య అన్నదాన సత్రం అధ్యక్షుడు బొడ్డుపల్లి సుందరయ్య మాజీ అధ్యక్షులు దేవులపల్లి శంకరాచారి కార్పెంటర్ యూనియన్ అధ్యక్షుడు లంకెలపల్లి శంకరాచారి విశ్వబ్రాహ్మణ సంఘం సీనియర్ నాయకులు ఉద్దోజ పోతులూరిచారి,శ్రీనివాస్ చారి, సురోజు వెంకటేశ్వర్లు శ్రీనివాసచారి, తంగేళ్లపల్లి మట్టా చారి నెమోజుశ్రీరాములు సురోజు బ్రహ్మచారి ఉపేంద్ర చారి ఆకారపు జానకి రామయ్య , ఫాలోజు రామాచారి జానకి రామయ్య పవన్ శ్రీపాదపు శ్రీనివాస్ చారి దాసోజు వెంకటాచారి సాయికుమార్ ఉరిమిళ్ళ సత్యనారాయణ చారి మండలోజు సతీష్ కటికం వెంకన్న విజయ్ కుమార్ దేవులపల్లి యాదయ్యచారి సైదాచారి కటకం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలి ప్రిజం పబ్‌లో కలుపులు



శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 02 ( నిజం చెపుతాం ) : – హైదరాబాద్‌లో శేరిలింగంపల్లి నియోజకవర్గం లో గచ్చిబౌలి డివిజన్ నానక రామ్ గూడ లో ప్రిజం పబ్బు యజమానులకు దొంగకు మాట మాటకు పెరిగి దొంగకాల్పులు జరిపాడు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ కు ఫోన్ చేయగా పోలీసు వచ్చారు పోలీసులు అతన్ని పట్టుకునే ప్రయత్నం చేశారు అతని వినకుండా పోలీస్ మీద కాల్పులు జరిపాడు అలాగేబౌన్సర్ పట్టుకునేందుకు ప్రయత్నించగా బౌన్సర్ మీద కాల్పులు జరిపాడు. ఈ క్రమంలో దొంగ మల్ల కాల్పులు జరపడంతో కానిస్టేబుల్ వెంకట్రెడ్డి, బౌన్సర్కు గాయాలయ్యాయి. ఎట్టకేలకు దొంగను గచ్చిబౌలి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది గచ్చిబౌలి సీఐ.

# హైస్కూల్లో రాష్ట్రస్థాయి పురుషుల కబడ్డీ పోటీలు ప్రారంభం

**- కబడ్డీ అసోసియేషన్ మండల అధ్యక్షుడు.**

**- నూకల సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో.**

నేరేడుచర్ల ఫిబ్రవరి 2, నిజం చెపుతాంన్యూస్: రాష్ట్రస్థాయి సీనియర్ పురుషుల కబడ్డీ పోటీలను ఆదివారం నేరేడుచర్ల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో కబడ్డీ అసోసియేషన్ మండల అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న కబడ్డీ పోటీలను ఉమ్మడి నల్లగొండ జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు అల్లం ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కబడ్డీ పోటీలలో సూర్యాపేట జిల్లా జట్టుకు చెందిన సుమారు 50 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కబడ్డీ క్రీడాకారులకు నూకల సందీప్ రెడ్డి క్రీడా దుస్తులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కబడ్డీ ఆసోసియేషన్ మండల కార్యదర్శి పంగ సైదులు, శెట్టి రామచంద్రరావు, నామ నరసింహారావు, శ్రీనివాస్ రెడ్డి, వెంకటరెడ్డి, అడహాక్ కమిటీ జిల్లా కన్వీనర్ కార్తయ్య, గజ్జల కోటేశ్వరరావు, ఇంజమూరి శ్రీకాంత్,ఎండి కలీం తదితరులు పాల్గొన్నారు.ఎంపికైన జిల్లా కబడ్డీ జట్టురాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొనే సూర్యాపేట జిల్లా పురుషుల సీనియర్ కబడ్డీ జట్టు ఎంపికైనట్లు అడహాక్ కమిటీ చైర్మన్, కన్వీనర్ ఆర్. భూలోకరావు, జి.కార్తయ్య, తెలిపారు. ఈనెల 4 నుండి 7వ తారీకు వరకు జరిగే 71వ అంతర్ జిల్లాల రాష్ట్రస్థాయి పురుషుల కబడ్డీ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.ఎంపికైన క్రీడాకారులు.బి. సతీష్, ఎస్. అనిల్, కె.సాయి, ఏ.నవీన్, బి. శ్రీకాంత్, బి.జానకి రాములు, బి.సైదులు, పి.కార్తీక్, టి. వినోద్, ఎం.జానీ, బి.మాధవరెడ్డి, కె.వీరస్వామి ఎంపికయ్యారు. ఈ క్రీడలకు కోచ్



సిహెచ్ వినయ్, మేనేజర్ గా కర్ణాకర్ వ్యవహరించారు.

# దండు మైసమ్మ దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు

తుంగతుర్తి ప్రతినిధి జనవరి 22 నిజం చెబుతాం చైతన్య భారతి పూర్వపు విద్యార్థులు 1989- 1990 బ్యాచ్ కి చెందిన విజిత గుప్తా తన కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేకంగా ఆదివారం రోజున దండు మైసమ్మ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు .అనంతరం ఒకరికొకరు మాట్లాడుకొని ఆనందంలో, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారుఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులైన డాక్టర్ నిర్మల్ కుమార్ హేమచందర్ ,మండల సుధాకర్ ఓరుగంటి శ్రీనివాస్ గోవిందరావు ఎన్వి రావు అజయ్ కుమార్, లక్ష్మీనారాయణ సిహెచ్ వెంకటేశ్వర్లు ఎండి షఫీ జమీల్ కిరణ్ సుధీర్ రెడ్డి అమరేందర్ రెడ్డి, హరి, సురేష్ రెడ్డి ,శోభా రెడ్డి, హైమావతి ,స్వర్ణ, సోమలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు



## బీర్కూరు నుండి బాసర పాదయాత్ర



కోటగిరి, ఫిబ్రవరి 2 (నిజం చెపుతాం ) :వసంత పంచమి సందర్భంగా బీర్కూరు మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయం నుంచి గురుస్వామి సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో బాసరకు పాదయాత్రగా బయలుదేరిన స్వాములు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి 95 మంది భక్తులు బాసరకు బయలుదేరారు. భక్తిశ్రద్ధలతో దీక్ష తీసుకొని ప్రతి సంవత్సరం బేలుదేరుతున్నట్లు చెప్పారు. 10వ సారి పాదయాత్రగా వెళ్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగం గురుస్వామి, గుడికొండ బాలకృష్ణ, డాక్టర్ బాలకృష్ణ, శశికాంత్, కొర్రి శివకుమార్ యాదవ్, చీదరి రాజు, మల్లొడ్డి విట్టల్, ఆకాష్ కుమార్, కందకుర్తి సంతోష్ గుప్తా, రాములు, సిద్దు, నారం శ్రీనివాస్, సాయికృష్ణ తదితరులు పాదయాత్రగా వెళ్లారు.

# ఐ ఫోకస్ లో సూపర్ సండే ఉత్సవాలు..

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 2 ( నిజం చెబుతాం) ఐ ఫోకస్ లో జరిగిన సండే ఉత్సవాలు యువతలో నూతన జోష్కి వేదిక ఉప్పల్ బగాయతులోని ఐఫోకస్ మిషన్ ప్రధాన కార్యాలయం సుజనాలయంలో ఆదివారం సూపర్ సండే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు కొత్త ఆశలను రేకెత్తించాయి శ్రీ దక్షిణామూర్తి ఆడిటోరియం విద్యార్థులు యువత ఐ ఫోకస్ ఉద్యమ సభ్యులతో కలకలలాడింది మేధావులు కార్పొరేట్ డిపుణులు ప్రేరణత్మక వ్యక్తులు తమ అనుభవాలు పంచుకొని యువతలో స్ఫూర్తితో నింపారు ఈ కార్మికులు యువతను వారి స్వప్నాలకు దగ్గర చేసేందుకు వారి లక్ష్యాలను సహకారం చేసేందుకు ప్రేరేపించింది విద్యార్థులు యువత ఆసక్తిగా పాల్గొని మెంబర్స్ అందించిన విలువైన మార్గదర్శకాలను స్వీకరించారు ఒకరి అనుభవం మరొకరికి ప్రేరణగా నిలవడం ఈ కార్యక్రమం ప్రత్యేకతగా మారింది సూపర్ సండే ఉత్సవాలలో భాగంగా ఐఫోకస్ ప్రీమియర్ లీగ్ ర్యాలీ ఉప్పల్ బాగా ఎత్తు వీధులను ఇచ్చేది యువత సాధికారతకు సంకేతం గా మారిన ఈ ర్యాలీ ఐ ఫోకస్ ముఖ్య సమన్వయకర్త శ్రీ వాసుదేవ శర్మ చేతుల మీదుగా ప్రారంభమైంది, బైకులు కాలర్తో ఐఫోకస్ ప్రేయర్ లీగ్ సభ్యులు ర్యాలీగా తమ తమ రంగాలను ప్రతిబింబించే బ్యానర్ ప్రదర్శిస్తూ మార్గదర్శకత్వానికి అంకితమై ఉన్నామని స్పష్టం చేశారు, ఈ కార్యక్రమంలో విద్యార్థులు సైనికులు పారిశ్రామికవేత్తలు సామాజిక సేవకులు ఐటీ వృత్తి డిపుణులు తదితరులు పాల్గొని యువతను ప్రేరేపించారు ర్యాలీ అంతటా నినాదాలు మార్మోగి యువతలో కొత్త ఉద్యోగాన్ని స్థానిక ప్రజలు అద్భుత దృశ్యాధించి



రిషబ్ చేస్తున్న సేవలను అభినందించారు ఈ తరం యువత చట్టాలను సహకారం చేయాలని దీక్షతో ముందుకు సాగుతున్న ఐ ఫోకస్ మిషన్ యువత భవిష్యత్తును తీర్చిదిద్దడంలో మరో అడుగు వేసింది ఒకరి విజయ మరొకరికి ఉద్యమం ఎంతో మందికి మార్గదర్శక నిలిచింది

## గోసేవ చేయడం అంటే సకల దేవతల పూజించడంతో సమానం

### - బిజెపి మేడ్చల్ ఇంచార్జీ ఏనుగు సుదర్శన్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 2 ( నిజం చెబుతాం )నాగరం మున్సిపాలిటీ రాంపల్లి లో వెనాతుల శివాదిత్య శర్మ శ్రీమతి లాస్య ప్రణతి బృందావనం గోసేవా సంస్థ ఆధ్వర్యంలో 108 గోదాన మహా యాగ మహోత్సవ నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్ పర్సన్ కౌకుంట్ల చంద్రారెడ్డి తో కలసి పాల్గొన్నారు,మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్ నాగారం మున్సిపల్ బిజెపి అధ్యక్షులు నాగరాజు యాదవ్ తో కలిసి పాల్గొని బృందావనం యాప్ ను ప్రారంభించిన ఏనుగు సుదర్శన్ రెడ్డి

# కమాన్ శంకుస్థాపన లో కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 2 (నిజం చెబుతాం)ఉప్పల్ డివిజన్ లోని న్యూ శాంతి నగర్ కాలనీ కమాన్(ముఖ ద్వారం) భూమి పూజ ఆదివారం జరిగింది.భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి విచ్చేశారు.కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, కాలనీలవాసుల సమక్షంలో కమాన్ శంకుస్థాపన (భూమి పూజ ) వైభవంగా జరిగింది.న్యూ శాంతి నగర్ లోని శ్రీ అభయ ఆంజనేయస్వామి దేవాలయం ముఖధ్వరం నిర్మాణానికి 10లక్షల రూపాయలు విరాళం అందించిన బియ్య లింగయ్య గారి కుటుంబ సభ్యులను కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ప్రత్యకంగా అభినందించారు ఈ కార్యక్రమం లో న్యూ శాంతి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పబ్బతి వెంకటేష్ , గౌరవ అధ్యక్షులు మన్నే సిద్ది రాములు, జనరల్ సెక్రెటరీ బాదే ఆంజనేయులు, ఉపాధ్యక్షులు నడిపూడి భాస్కర్ కొండం రాఘవేందర్ రెడ్డి, తన్నేరు కొండల్ రావు, ముఖ్య



సలహాదారులు కావాలి శ్రీనివాస్, లింగంపల్లి రామకృష్ణ తుమ్మల దేవి రెడ్డి ,సత్యనారాయణ, జాయింట్ సెక్రెటరీ బచ్చ నర్సింహా, ఆర్గనైజర్ సెక్రెటరీ సంబరం శివ కుమార్, గువ్వల భరత్ కుమార్, అంబటి సందీప్, గాలేగోని అజయ్, కోశాధికారి



చిన్నరాజు ప్రేమ్ కుమార్, పబ్బతి పుష్ప లత , చంద్ర కళ, మంజుల , వెంకట్ లక్ష్మి , మల్లమ్మ రజితమ్మ,సోము బాలమణి,ఈగ ఆంజనేయులు,ఈగ రాజేష్, ప్రశాంత్, శివ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం కెసిఆర్ ను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 2 (నిజం చెబుతాం )ఎర్రవెల్లి లోని తన (కెసిఆర్ ) నివాసం లో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు .( కేసిఆర్) ను కుటుంబ సమేతంగా మర్యాద పూర్వకంగా కలిసి ఈ నెల 15 వ తేదీన జరుగు తన కూతురు వివాహానికి రావాల్సిందిగా ఆహ్వానించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి .

# మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉన్న బడ్జెట్

### - బిజెపి నాయకులు గోన శ్రీకాంత్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 2 (నిజం చెబుతాం)పార్లమెంట్ లో కేంద్ర ప్రభుత్వం ఆర్థిక మంత్రి నిర్మల సీతారమన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్య మధ్య తరగతి ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉందని చిల్కానగర్ డివిజన్ అధ్యక్షులు గోనె శ్రీకాంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో చిల్కానగర్ చౌరస్తాలో టపాసులు కాల్చి సీట్లు పంచుకోని హర్షం వ్యక్తం చేశారు.బి

ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం ఆర్థిక మంత్రి నిర్మల సీతారమన్ 2025-2026 సంవత్సరానికి గాను ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్య మధ్య తరగతి పేద ప్రజల కళ్ళల్లో వెలుగులు నింపయాని ముఖ్యంగా ఉద్యోగులకు 12 లక్షల ఆదాయం పన్ను రద్దు చేసి ఉద్యోగులకు మధ్య తరగతి ప్రజలకు మోదీ సర్కారు బహుమతి ఇచ్చిందని రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డు పరిమితి 3 లక్షల నుంచి 5లక్షలకు పెంచింది. ప్రతి సంవత్సరం 10,000 మెడికల్ సీట్లు వచ్చే ఐదు ఏళ్లలో 75,000 మెడికల్ సీట్లు. ఎం ఎస్ ఎం ఈ లకిచ్చే రుణాలు రూ.5.లక్షల నుంచి 10లక్షలకు పెంచింది. 8 కోట్ల మంది చిన్నారులకు కోటి మంది బాలింతల కోసం అంగన్వాడీ 2.0 వృద్ధి.నూతన విమానాశ్రయాల ఏర్పాటు విమాన సర్వీసులు ప్రభుత్వ పాఠశాలలో బ్రాడ్ బ్రాండ్ ఇంటర్నెట్ సౌకర్యం నిత్యావసర వస్తువులపై పన్ను తగ్గింపు వైద్యం కోసం కొన్ని క్యాన్సర్ మందులపై పూర్తిగా ధరలు తగ్గించిందిని ఇలా వికసిత్



భారత్ బడ్జెట్ 2025 - 2026 లో వ్యవసాయ, కార్మిక, పారిశ్రామిక రంగాలతో పాటు విద్య, వైద్య, రియల్ ఎస్టేట్, ఐటి రంగాల్లోనూ సమూల మార్పులు చోటు చేసుకుంటున్నాయని పేద మధ్య తరగతి ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని భారతదేశం అభివృద్ధిలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ఈ బడ్జెట్ ఉపయోగ పడుతుందని అన్నారు భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారికి ఆర్థిక మంత్రి నిర్మల సీతారమన్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పలుగుల యాదగిరి, వైద్యుల వీరారెడ్డి, గొట్టిముక్కల ప్రదీప్ కుమార్, దాసరి యాదగిరి, డప్పు దత్తసాయి, తిరుపతి సత్యనారాయణ యాదవ్, పి.శ్రీనివాసరావు ,కావాలి నర్సింహ్మా, పోలోజు శ్రీనివాస్ చారి, కాసుల రామకృష్ణ గౌడ్,రాయల్ సతీష్, తన్నీరు కొండల్ రావు, రామరాజు యాదవ్, తెలంగాణ సంపత్,పైడిపాల సాయిలు, సీకూరి కృష్ణ ముదిరాజ్, ఎక్కలదేవి నర్సింహ్మాలు, పెరుమాళ్ శివ కుమార్, ప్రభావతి, మమత, కవిత, రాచకొండ శివకుమార్, శేఖర్, నాంపల్లి అశోక్, తదితరులు పాల్గొన్నారు.బి

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజా పాలన లక్ష్యం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 2 (నిజం చెబుతాం)ఇందిరమ్మ రాజ్యానికి స్ఫూర్తి. గీ పని పడ్డది బిడ్డా అని ఉప్పల్ నియోజకవర్గ నలుమూలల నుండి ప్రతి రోజు వచ్చే ప్రతి ఒక్కరి కష్టంలో తోడుంటున్న. వారి కష్టాలను తీర్చేందుకు ప్రయత్నిస్తున్నా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందమల్ల పరమేశ్వర్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి అండతో... ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేస్తున్నడు పని అయ్యాక సల్లగుండు బిడ్డ అని దీవించే అమ్మలు, అక్కల దీవేనలు రేవంత్ సర్కార్ కు, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి వెయ్యి ఏనుగుల బలం అందిస్తాయి. ఈ సందర్భంగా కాలనీ సమస్యలపై మందమలు పరమేశ్వర్ రెడ్డిని కలిసిన సాయిబాబా కాలనీ ప్రెసిడెంట్ లెక్కల అంజిరెడ్డి, జనరల్ సెక్రెటరీ సవుల్లా సురేష్, సాయిబాబా కాలనీ వాసులు మీ సమస్యలకు నేను తోడుగా ఉంటానన్న నియోజకవర్గ ఇన్చార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే తెల్లం.

### - మండల పరిధిలోని యువత సమన్వయంతో దబ్బనూతుల క్రికెట్ ప్రీమియర్ లీగ్ ప్రారంభం

భద్రాచలం ఫిబ్రవరి 2 ( నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:దుమ్మగూడెం మండల పరిధిలోని క్రీడాకారులు,యువత సమన్వయంతో ది:-02.02.205 నుండి దబ్బనూతల కేంద్రంగా జరుగుతున్న మండలస్థాయి క్రికెట్ ప్రీమియర్ టోర్నమెంట్'కు కమిటీవారి ఆహ్వానముమేరకు ముఖ్యఅతిథిగా హాజరై టోర్నీని ప్రారంభించిన భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులుతెల్లం వెంకటరావు,ఈ టోర్నీకి మొదటి బహుమతి%ళి30116రి%ని ఎమ్మెల్యే తెల్లంగారు మరియురెండోవ బహుమతి%ళి20116రి%ని మంత్రి పొంగులేటి,తరపున అందజేయడం జరుగుతుందిఈ కార్యక్రమంలోస్థానిక మండల పార్టీ అధ్యక్షులు లంకా. అబ్బులు,, భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ సీతమ్మ,మాజీ జడ్పీటీసీ సత్యాలు,యాటపాక జడ్పీటీసీ ఉబ్బ.సున్మిత,గ్రామస్తులు,ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మండలస్థాయి క్రీడాకారులు,స్థానిక యువత, టోర్నమెంట్ నిర్వాహకులు తోట. రమేష్, పిసోడి. రాజు,తదితరులు పాల్గొన్నారు.






## మూర్తి కంఫర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ లో అగ్నిప్రమాదం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 2 ( నిజం చెబుతాం )ఉప్పల్ భగయత్ లో శిల్పరామం సమీపంలో మూర్ఫీ కంఫర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ లో అగ్నిప్రమాదం.షార్ట్ సర్క్యూర్ తో అగ్ని ప్రమాదం సంభవించినట్టు తెలుస్తుందిపత్తి, ఫోం కి సంబంధించిన పర్పులు, పిల్లో, ఇతర సాఫ్ట్ వస్తువులు మంటలకు ఆహుతి అయ్యాయి.సంఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది, మూడు ఫైర్ ఇంజన్లతో మంటలను ఆర్పుతున్నారు.



BASAVATARAKAM INDO-AMERICAN CANCER HOSPITAL & RESEARCH INSTITUTE

# నిజం చెపుతాం

Nijam Cheputham తెలుగు దినపత్రిక

సూర్యాపేట ఆదివారం 02-02-2025 ఎడిటర్: కామళ్ల కాంతయ్య సంపుటి: 3 సంచిక: 351 పేజీలు: 4 వెల: రూ.1/-

# రొబోటిక్ సర్జికల్ సిస్టం వినియోగంపై బసవతారకంలో ప్రత్యేక వర్క్ షాపు

- బసవతారకఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రిలో రెండు రోజులపాటు వర్క్ షాప్

-పాల్గొన్న రెండు తెలుగు రాష్ట్రాల వైద్యులు

-4వ జనరేషన్ డావిన్సి రోబోటిక్ వ్యవస్థను బసవతారక హాస్పిటల్ లో అందుబాటులోనికి తీసుకొని వచ్చామన్న బసవతారక చైర్మన్ నందమూరి బాలకృష్ణ







హైదరాబాద్, ఫిబ్రవరి 2(నిజం చెపుతాం):బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చి ఇన్సిస్టిట్యూట్ లోని యూరో ఆంకాలజీ విభాగం వారు యూరో ఆంకాలజీలో రొబోటిక్ సర్జికల్ సిస్టం యొక్క వినియోగంపై ప్రత్యేక వర్క్ షాపు ను ఆదివారం నిర్వహించింది. ఈ వర్క్ షాపులో హాస్పిటల్ సర్జికల్ ఆంకాలజీ విభాగపు అధిపతి డా. టియస్ రావ్ మార్గదర్శకత్వలో యూరో ఆంకాలజీ విభాగపు అధిపతి డా. రాకేష్ శర్మ నేతృత్వంలోని సుక్షితులైన శస్త్ర చికితిత్స నిపుణులు అత్యాధునిక రోబోటిక్ సర్జకిల్ సిస్టం ను ఉపయోగించి ఎలాంటి సంక్లిష్టమైన శస్త్ర చికిత్సలు చేయవచ్చో లైవ్ లో ప్రదర్శిస్తూ శిక్షణ ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా రెండు రోజుల పాటూ అనగా ఫిబ్రవరీ 1 నుండి 2 వ తేదీలలో రొబోటిక్ సర్జికల్ వ్యవస్థను ఉపయోగించి ప్రొస్టటెక్టమీల నుండి లాప్రోస్కోపిక్ సిస్టెటమీస్ లతో పాటూ ఖచ్చితత్వంతో కూడిన నెప్రెక్టమీస్ వరకూ పలు రకములైన శస్త్ర చికిత్సలను డా. రాకేష్ శర్మ, సీనియర్ యూరో ఆంకాలజిస్టు మరియు యూరో ఆంకాలజీ విభాగాధిపతి నేతృత్వంలో డా. శ్రీవత్స నరసింహ, డా. అశ్విన్ గిరిధర్, డా. అమిరేష్ మోహన్ లతో కూడిన బిఐఎసిహెచ్ అండ్ ఆర్ఐ శస్త్ర చికిత్స నిపుణుల బృందం ద్వారా వివరించబడ్డాయి.రెండు రోజుల పాటూ నిర్వహించబడిన ఈ వర్క్ షాపును ఉదయం 9 గంటలకు జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో నందమూరి బాలకృష్ణ చైర్మన్ లాంఛనంగా ప్రారంభించారు ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో డా. రాఘవరావు పోలవరపు, ట్రస్టు బోర్డు సభ్యులు, డా. కె కృష్ణయ్య సీఈవో, డా. టియస్ రావు, మెడికల్ డైరెక్టర్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నందమూరి బాలకృష్ణ, చైర్మన్ మాట్లాడుతూ రొబోటిక్ సర్జరీ సిస్టం ను హాస్పిటల్ లో 2017 లోనే అందుబాటులోనికి తీసుకొని వచ్చామని వివరించారు. ఈ వ్యవస్థను ఉపయోగించి సుమారు 800 కి పైగా శస్త్ర చికిత్సలను చేయడం ఒక రికార్డని తెలుపుతూ 31 జనవరి నాడు అత్యాధునిక 4వ జనరేషన్ డావిన్సి రాబొటిక్ వ్యవస్థను హాస్పిటల్ అందుబాటులోనికి తీసుకొని వచ్చామని గుర్తు చేశారు. ఇతర హాస్పిటల్స్ కన్నా బిఐఎసిహెచ్ ఎండ్ ఆర్ఐ లో ఈ రొబోటిక్ శస్త్ర చికిత్సలను అత్యంత అందుబాటైన ధరలలో చేస్తున్నామని వివరించారు. ఇలా ఎప్పటికపుడు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన వ్యవస్థలను బసవతారకం ప్రవేశ పెడుతుందని వాటి ద్వారా సంపాదించిన విజ్ఞానాన్ని, అనుభవాన్ని పంచడానికి ఇలాంటి ఎన్నో వర్క్ షాపులను నిర్వహిస్తోందని ప్రకటించారు. రెండు తెలుగు రాష్ట్రాలలో ఎన్నో చోట్ల ప్రత్యేక క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపులను కూడా హాస్పిటల్ నిర్వహిస్తోందని తద్వారా క్యాన్సర్ ను ముందస్తుగా గుర్తించే ప్రయత్నం చేస్తోందని కూడా వివరించారు. కార్యక్రమంలో డా. రాఘవరావు పోలవరపు, ట్రస్టు బోర్డు సభ్యులు, డా. టియస్ రావు, మెడికల్ డైరెక్టర్, డా కల్పనా రఘునాథ్, అసోసియేట్ డైరెక్టర్, అకడమిక్స్, డా ఫణి కోటేశ్వరరావు, మెడికల్ సూపర్నింటెండెంట్, డా. రాకేష్ శర్మ, హెడ్-యూరో ఆంకాలజీ విభాగం, రెండు తెలుగు రాష్ట్రాల నుండి వచ్చిన వైద్యులు, హాస్పిటల్ వైద్యులు, వైద్యేతర సిబ్బంది సంఖ్యలో పాల్గొన్నారు.











